ప్రజాశక్తి

శుక్రవారం 7 నవంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పట్టవా ?

మాట్లాడుతున్న జెడ్పి చైర్‌పర్సన్ సుభద్ర

- గిరిజన ఆశ్రమాల్లో మరణాలను అరికట్టండి
- స్థాయీ సంఘ సమావేశాల్లో పలువురు జెడ్‌పిటిసిలు
- పింఛన్ల మంజూరు, గృహ నిర్మాణాల వేగవంతం కోసం డిమాండ్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : హాస్టల్ విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని, వారి ఇబ్బందులు పట్టకపోవడం శోచనీయమని పలువురు జెడ్‌పిటిసిలు అన్నారు. అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల మరణాలను అరికట్టాలని అనంతగిరి సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు సహా ఏజెన్సీ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 1 నుంచి 7 వరకూ స్థాయీ సంఘ సమావేశాలు జెడ్పి ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జరిగాయి. తొలుత ఇటీవల అకాల మరణం పొందిన కొయ్యూరు జెడ్‌పిటిసి వారా సూకరాజుకు సభ్యులు సంతాపం తెలిపారు. తదుపరి 2వ స్థాయీ సమావేశం ప్రారంభమైంది. డిఆర్‌డిఎ, హౌసింగ్, సివిల్ సప్లైస్, విద్యా, వైద్య ఆరోగ్య శాఖలపై చర్చ సాగింది. సుభద్ర మాట్లాడుతూ కొత్త పెన్షన్ల మంజూరు వివరాలను తెలపాలని కోరారు.

గొలుగొండ జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లు మంజూరు చేసే విషయంలో విచారణ పేరుతో లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వితంతు పెన్షన్ల మంజూరులో జాప్యంపైనా ప్రశ్నించారు.

అనంతగిరి సిపిఎం జెడ్‌పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలను అరికట్టాలన్నారు. ఇటీవల కాలంలో వరుస మరణాలతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఒక్కో పాఠశాలలో 300 నుంచి 600 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వారి ఆరోగ్య రక్షణ కోసం నేటి వరకూ ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంల నియామకాలు జరగలేదని తెలిపారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా ? అని ప్రశ్నించారు. ఈ మరణాలు ప్రభుత్వ హత్యలేనని అన్నారు. బొర్రా ఆశ్రమ పాఠశాలలో నేటికీ విద్యార్థులు బురద నీరు తాగుతున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. డముకు ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ, డొంకపుట్టు పాఠశాలకు అదనపు భవనం నిర్మించాలన్నారు. గిరిజన ప్రాంతంలో గృహాల మంజూరు, మిగతా 2లో..

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తున్న గంగరాజు

సెల్ టార్చ్ వెలుగులోనే మహిళకు చికిత్స అందిస్తున్న నర్సు

అంధకారంలో కెజిహెచ్

- సాయంత్రం నుంచి నిలిచిన విద్యుత్ సరఫరా
- రోగులకు తీవ్ర అవస్థలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయిని కెజిహెచ్‌లో గురువారం సాయంత్రం నుంచి అంధకారం అలుముకుంది. ఆసుపత్రిలోని చాలా విభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. స్త్రీల వార్డులో పరిస్థితి దయనీయంగా మారింది. జనరేటర్లు అక్కడక్కడా పనిచేసినా చికిత్సలు ముందుకు సాగలేదు. సెల్‌ఫోన్ టార్చ్ వెలుగుల్లోనే నర్సులు సేవలు అందించారు. ఉక్కబోతతో రోగులు పడ్డ బాధలు వర్ణనాతీతం. అధికారులు, ప్రభుత్వం నుంచి ప్రత్యామ్నాయ చర్యలు కొరవడ్డాయి. ఈ ఏడాది ఆగస్టులోనూ ఇటువంటి పరిస్థితే ఎదురైంది. ఆసుపత్రి సిఎస్ఆర్ బ్లాక్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆ ఘటన నుంచైనా అధికారులు పాఠాలు నేర్వలేదు.

ఆకట్టుకుంటున్న అనకాపల్లి పుస్తక మహోత్సవం

వార్త 5లో..

పర్యావరణహితంగా భాగస్వామ్య సదస్సు

వార్త 2లో..

విశాఖ బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

వార్త 8లో..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ..

కొనసాగిన ఎసిబి సోదాలు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం : విశాఖ జిల్లాలోని మధురవాడ, పెదగంట్యాడ, జగదాంబ ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండో రోజైన గురువారమూ ఎసిబి అధికారులు సోదాలు కొనసాగించారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చిన వారి నుంచి వివరాలు సేకరించారు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీగా అవినీతి జరుగుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో అక్కడ మరింత దృష్టి పెట్టారు. పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని పలు డాక్యుమెంట్లను, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఏడాది కాలంలో నిర్వాసిత కాలనీల్లో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లపై దర్యాప్తు చేపట్టారు.

నేడు విశాఖలో కార్మిక ప్రదర్శన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 'అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం', విశాఖలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకూ జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 10:30 గంటలకు విశాఖ నగరంలోని సరస్వతీ పార్కు నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక ప్రదర్శన జరగనుంది.

ఈ ప్రదర్శనను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు ప్రారంభించనున్నారు. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

క్యాంటీన్ ప్రారంభంలో మేయర్, ఎమ్మెల్యేలు

తొలి తృప్తి క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో ప్రప్రథమంగా తృప్తి క్యాంటీన్ ఆర్‌కె బీచ్ సమీపంలో గురువారం ప్రారంభమైంది. నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, జివిఎంసి యుసిడి పీడీ పిఎం.సత్యవేణిలతో కలిసి దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. నగరంలో ఐదు క్యాంటీన్లు ఏర్పాటు కావాల్సి మిగతా 2లో..

'ఉక్కు' ప్రైవేటీకరణ లేదని కేంద్రం ప్రకటించాలి

- స్టీల్‌ప్లాంట్‌ను రక్షించలేకుంటే చంద్రబాబు రాజీనామా చేయాలి
- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

మాట్లాడుతున్న చింతా మోహన్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడం లేదని కేంద్రం డిసెంబర్ 31లోగా ప్రకటించాలని, అలా కాని పక్షంలో ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించడంలో విఫలమైన సిఎం చంద్రబాబు తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. గురువారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ నేపథ్యంలో ఉక్కు కార్మికులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. కోట్ల రూపాయల లాభాల్లో ఉన్న గూగుల్‌కు విశాఖలో డేటా సెంటర్ కోసం 22 వేల కోట్ల ప్రజాధనాన్ని రాయితీల రూపంలో ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐదు వేలలోపు ఉద్యోగాలు వస్తాయో లేదోగానీ, దానికి 500 ఎకరాల భూములు, పెద్ద మొత్తంలో రాయితీలు ఇవ్వడం దారుణమన్నారు. ఉత్తుత్తి ఊకదంపుడు ఉపన్యాసాలు ఆపాలని కూటమి నేతలకు హితవు పలికారు. రైతుల పరిస్థితి ఎపిలో దారుణంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోటీశ్వరులకు రుణాలు మాఫీ చేస్తున్నాయని, పేదల కష్టాలను పట్టించుకోవడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపైకి ఓ న్యాయవాది చెప్పు విసిరిన ఘటన నేటి న్యాయవ్యవస్థ పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. పత్రికా స్వేచ్ఛ కరువైందన్నారు.

మొదటి పేజీ తరువాయి..

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పట్టవా ?

ఎల్‌పిసిలు, ఇళ్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం వంటి అంశాలను సమావేశం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ చర్యలతో ఇళ్ల నిర్మాణాల పట్ల లబ్ధిదారులు ఆసక్తి చూపటం లేదన్నారు. దీనిపై అల్లూరి జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్పందిస్తూ గతంలో ఇచ్చిన ఎల్‌పిసిలు చెల్లుతాయని, ఆర్‌డిఒ, తహశీల్దార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం గంగరాజు మరలా మాట్లాడుతూ గిరిజన మండలాలలో ఉచిత వంటగ్యాస్ పథకం, ఇకెవైసిపై అవగాహన కల్పించాలన్నారు. అవగాహన లేక అనేకమంది లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలిపారు.

అరకు జెడ్‌పిటిసి శెట్టి రోహిణి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పాఠశాలలకు ప్రహరీ గోడలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. మునగపాక జెడ్‌పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ మాట్లాడుతూ తమ మండలంలోని కాకరాపల్లి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ తప్పిదాలకు పాల్పడిన అంశంపై దర్యాప్తునకు వేసిన కమిటీ నివేదిక ఏమైందని ప్రశ్నించారు. దీనికి డిఇఒ బదులిస్తూ కమిటీ నివేదిక పూర్తయిందని, హెడ్మాస్టర్ తప్పు చేసినట్లు నిర్ధారణ అయింని తెలిపారు. నర్సీపట్నం జెడ్‌పిటిసి సకల రమణమ్మ మాట్లాడుతూ వేములపూడి బాలికల వసతిగృహం కారుతోందన్నారు. కె.కోటపాడు జెడ్‌పిటిసి ఈర్లె అనురాధ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం డబ్బులు పూర్తిస్థాయిలో లబ్ధిదారుల ఖాతాలో వేయలేదని తెలిపారు. మునగపాక జెడ్‌పిటిసి స్వామి సత్యనారాయణ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకంపై కొన్ని అభ్యంతరాలను లేవనెత్తారు. రోడ్ల అధ్వానం, ఆసుపత్రుల్లో కొరవడిన సౌకర్యాలు, ఇతర స్థానిక సమస్యలను పలువురు జెడ్‌పిటిసిలు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో జెడ్‌పి సిఇఒ పి.నారాయణమూర్తి, మూడు జిల్లాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం జాగ్రత్త : జెడ్‌పి ఛైర్‌పర్సన్ సుభద్ర

జెడ్‌పి ఛైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ వర్షాలు, శీతాకాలం కారణంగా విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని, వారికి వేడి నీరు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. మరమ్మతుల్లో ఉన్న వాటర్ ప్యూరిఫ్లయర్లను వెంటనే బాగు చేయించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలను, ఎఎన్‌ఎంలను నియమించాలని అన్నారు.

తృప్తి క్యాంటీన్ ప్రారంభం

ఉండగా బీచ్ రోడ్డులో మొదటిది అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇది పూర్తిగా డ్వాక్రా మహిళలచే నడువనుందని తెలిపారు. అతి తక్కువ ధరతో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలు ఇక్కడ లభిస్తాయన్నారు. ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జివిఎంసి యుసిడి ఎపిడిలు, సిఒలు, రిసోర్స్‌పర్సన్లు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేయండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 10 నుంచి 19వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు విద్యా శాఖ నిర్వహించనున్న సమ్మేటివ్ -1 పరీక్షలను బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తాత్కాలికంగా కొద్ది రోజులు వాయిదా వేయాలని చైల్డ్ రైట్స్ అవేర్‌నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం కోరారు. ఈ మేరకు తాను రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్లకు లేఖలు రాశానని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు తోడ్పాటును అందించాలని కోరారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెంకటేశ్వర మెట్ట భూ సమస్య పరిష్కరిస్తా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కొన్ని దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న అల్లిపురం వెంకటేశ్వర మెట్ట దేవాదాయ శాఖ భూముల సమస్యను మూడు మాసాలలోగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గురువారం 33వ వార్డు కుమ్మరి వీధిలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, క్లస్టర్ ఇంచార్జ్ తిరుమల దేవి చక్రవర్తి, వెంకటేశ్వర మెట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. వెంకటేశ్వర మెట్ట సర్వే నెంబర్ 1261/ 1450లో దేవాదాయశాఖ బాధితులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. నియోజవర్గంలో అతిపెద్ద సమస్యగా ఉన్న 22 ఎ భూ సమస్యతో ప్రజలకు బ్యాంకులో రుణాలు లభించడం లేదని, ఇళ్లకు మరమ్మతులు చేసుకునే అవకాశం ఉండటం లేదని, రిజిస్ట్రేషన్లు కూడా కావటం లేదని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భీశెట్టి శ్రీను, గౌరవాధ్యక్షులు శరగడం మోహనరావు, సభ్యులు కోరిబిల్లి త్రినాథ్, ఎల్లపు గోపాలరావు, సూరిశెట్టి చిట్టి నాయుడు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న పట్టాభిరామ్

పర్యావరణహితంగా భాగస్వామ్య సదస్సు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దేశంలో మొట్టమొదటిగా పర్యావరణహితంగా సిఐఐ భాగస్వామ్య సదస్సును విశాఖలో నిర్వహించనున్నట్టు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. గురువారం ఆయన ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్‌లో జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి, మౌలిక సదుపాయాల విషయాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి అదనపు కమిషనర్ డివి.రమణమూర్తి, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ వేదికగా ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎంతో విశిష్టత ఉందన్నారు. సదస్సులో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి మూడు వేల మంది అతిథులు, ప్రతినిధులు విశాఖ నగరానికి వస్తున్నారని తెలిపారు. 10 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులుగా రానున్నాయని, తద్వారా 7 లక్షలా 50 వేల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన జరగనుందని తెలిపారు. భాగస్వామ్య సదస్సును పూర్తిగా 'జీరో వేస్ట్' మోడల్ కార్యక్రమంగా నిర్వహించనున్నామన్నారు. సదస్సులో ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వ్యర్థాలను వంద శాతం రీసైకిల్ చేసి పునర్వినియోగం చేయనున్నారని తెలిపారు. విశాఖపట్నాన్ని మోడల్ గ్రీన్ సిటీగా నిలబెట్టడమే లక్ష్యమన్నారు. సమీక్షా సమావేశంలో జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్ గోవిందరావు, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, రవికుమార్, నోవోటల్ జనరల్ మేనేజర్ లక్ష్మి పాల్గొన్నారు.

8, 9న వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : లిట్ లాంటర్న్ కల్చర్ అండ్ లిటరేచర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీలలో వైజాగ్ జూనియర్ లిటరరీ ఫెస్ట్ 2025ను విశాఖ నగరంలోని బీచ్ రోడ్‌లో ఉన్న హవా మహల్ వేదికగా నిర్వహిస్తున్నామని ఆ ఉత్సవాల డైరెక్టర్లు సోనాల్ సర్డ, సంధ్య గోడే, ప్రియా ఉప్పలపాటి తెలిపారు. గురువారం ఉదయం సిరిపురంలోని వివాన్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌ను 2018లో ప్రారంభించామని, కరోనా కారణంగా మూడేళ్లు నిర్వహించడం కుదరలేదని, మరలా 2023లో రెండుసార్లు నిర్వహించామని గుర్తుచేశారు. అప్పటి నుండి వరుసగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 8వ తేదీ ఉదయం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు కృష్ణ దేవరాయలు, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ పాల్గొంటారని తెలిపారు. విశాఖ నగరంలోని చిన్నారులకు విభిన్న కళల పట్ల అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా చిన్నారులతోపాటు వారి తల్లిదండ్రులకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఈ ఫెస్ట్ ద్వారా నిర్వహిస్తామన్నారు.

CHANGE OF NAMES

I, **BANDARU MURALI KRISHNA** (new name), My Father **BANDARU SURYANARAYANA** ,& My Mother **BANDARU SUDHARANI** (new names) of my Family & myself changed **Surname** from **BANDARI MURALI KRISHNA** (old name),father **BANDARI SURYANARAYANA** & Mother **BANDARI SUDHARANI** (old names) of myself & my Father & Mother. Residing of PLOT. 311, D.No.10-51-1, **Vishalakshinagar**, VISAKHAPATNAM-17 **AP.**
Here after called **new names** in **Surnames** of myself, father & mother's new name as myself **BANDARU MURALI KRISHNA,** father **BANDARU SURYANARAYANA** & mother **BANDARU SUDHARANI** for All Records & all for Legal Purposes..

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S. No. 01/2013
Between:
వాదులు: కాకర్ల వెంకట సుబ్బారావు (died) వగైరాలు
Vs
ప్రతివాదులు: కాకర్ల నరసింహమూర్తి (died) దండమూడి అనూరాధ, వగైరాలు
23వ ప్రతివాది: మొగళ్ళపు ఝాన్సీరాణి, W/o. నరసింహమూర్తి (లేటు), శాంతినగర్, ఏలూరు, ప॥గో॥జిల్లా
ప్రస్తుతం అడ్రసు: ఫ్లాట్ నెం.1501, Lavage-1, MK Gold Cast Community, ఎండాడ్, విశాఖపట్నం, విశాఖ జిల్లా.
పై నెంబరు దావాలో 23వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి దావా సమన్లు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా మీకు ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన దావా **ది. 21-11-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై నెంబరు దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
కొవ్వూరు **ఐ.వి.రమణమూర్తి**
ది.04-11-25 అడ్వకేట్, కొవ్వూరు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జడ్జి జూనియర్ డివిజన్ యలమంచిలి వారి కోర్టులో
ఇ.పి.నెం.14 (2023)
ఒ.యస్.నెం.141(2022)
మధ్యన
కురందాసు శ్రీనివాసు **...డి.హెచ్.ఆర్**
మరియు
మామిడి సత్యనారాయణ **...జె.డి.ఆర్**
టు
మామిడి సత్యనారాయణ,
తండ్రి అప్పారావు, గుర్రాజుపేట గ్రామం, గుడివాడ శివారు, యస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా.
ప్రచురణ
పై నెంబరు దావాలో జె.డి.ఆర్‌కు పలుపర్యాయములు కోర్టుద్వారా నోటీసులు పంపించిననూ సదరు జె.డి.ఆర్‌కు పర్సనల్‌గా సర్వకావటం లేదు. సదరు కారణంగా పై కోర్టువారు తేది.24.09.2025ని పేపర్ పబ్లికేషన్ ద్వారా పై జె.డి.ఆర్‌కు జనరల్ నోటీసునకు ఆర్డరువేసియున్నారు. సదరు జె.డి.ఆర్‌కు పేపర్‌పబ్లికేషన్ మూలంగా నోటీసులు సర్వ్‌చేయడంలో పై జె.డి.ఆర్‌కు ఏమైనా ఆక్షేపణలున్నచో పై కోర్టువారి ఎదుట **తేది.11-11-2025దిన ఉదయం 10.30 గంటలకు** హాజరై తమయొక్క ఆక్షేపణలు తమరుగాని, తమ వకీలు ద్వారా గాని తెలియచేయవలెను లేనియెడల మీకు పరోక్షముగా తీర్మానం చేయబడును.
ఇట్లు
యస్.వి.ఎ.ప్రసాదు, అడ్వకేటు,
రామ్‌నగర్, యలమంచిలి మున్సిపాలిటీ
యలమంచిలి, అనకాపల్లి జిల్లా
సెల్ : 7893802452

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION) AT : VISAKHAPATNAM
I.A.134/2025 in A.S. 7/2016
Between:
Shaik Mahaboob Subhan (Died) & others ...Petitioners/Appellants
And
Khadar Bibi (Died)& others ...Respondents
NOTICE
To,
R-2: SK. Madeena Vali, W/o. Subhana, Muslim, aged 55 years, R/at D.No.9-9-109/3, KSR Enclave, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.
R-4: Julika Begam, W/o. Rajan Ali, aged 48 years, R/at D.No.65-3-430/A, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.
Please take notice that the above-named petitioners/appellants filed the above I.A.134/2025 in A.S. 7/2016against you and the matter stands posted to **21-11-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-11-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
K. MADHUSUDANA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9989012912.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT : VISAKHAPATNAM
I.A.135/2025 in A.S. 7/2016
Between:
Shaik Mahaboob Subhan (Died) & others ...Petitioners/Appellants
And
Khadar Bibi (Died) & others ...Respondents
NOTICE
To,
R-2: SK. Madeena Vali, W/o. Subhana, Muslim, aged 55 years, R/at D.No. 9-9-109/3, KSR Enclave, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.
R-4: Julika Begam, W/o. Rajan Ali, aged 48 years, R/at D.No.65-3-430/A, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.
Please take notice that the above-named petitioners/appellants filed the above I.A.135/2025 in A.S.7/2016 against you and the matter stands posted to **21-11-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-11-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
K. MADHUSUDANA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9989012912.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT : VISAKHAPATNAM
I.A.136/2025 in A.S. 7/2016
Between:
Shaik Mahaboob Subhan (Died) & others ...Petitioners/Appellants
And
Khadar Bibi (Died) & others ...Respondents
NOTICE
To,
R-2: SK. Madeena Vali, W/o. Subhana, Muslim, aged 55 years, R/at D.No. 9-9-109/3, KSR Enclave, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.
R-4: Julika Begam, W/o. Rajan Ali, aged 48 years, R/at D.No.65-3-430/A, Mangapuram Colony, Maddilapalem, Visakhapatnam.
Please take notice that the above-named petitioners/appellants filed the above I.A.136/2025 in A.S.7/2016 against you and the matter stands posted to **21-11-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-11-2025** at **10:30 A.M** in the above Court, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
K. MADHUSUDANA RAO,
Advocate
Visakhapatnam,
Cell: 9989012912.

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT : VISAKHAPATNAM
I.A. 388/2025 in O.S.1887/2014
Between:
1) Guddipalli Ranga Rao (died)
2) Smt. Gudipalli Nagamani & others ...Petitioners/Plaintiffs
And
Sri Challapalli Sankar Rao & another ...Respondents/Defendants
NOTICE
To,
R-1: Sri Challapalli Sankar Rao, S/o. Simhachalam, SKML Musicals, D.No.10-50-11/5, Waltair Main Road, Near Care Hospital, Ramnagar, Visakhapatnam.
Please take notice that the above named petitioners/plaintiffs has instituted the above I.A. against you and the I.A. stands posted to **17-11-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on to **17-11-2025** at **10:30 A.M** in the above Court, failing which the petition will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
N.V.N. RAJU,
P. SHANKUKHA RAO
Advocates,Visakhapatnam,
Cell: 9849730668.

170 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : చిప్పాడ దివీస్ లేబొరేటరీ ఆధ్వర్యాన గురువారం తూడెం పంచాయతీలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పోలిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మనస్వి 170 విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులను దివీస్ సంస్థ ఉచితంగా అందజేసింది. డాక్టర్ మనస్వి మాట్లాడుతూ, చిన్న పిల్లల అనారోగ్య సమస్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దివీస్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, కె.నరసింహ, ఎ.శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న జాబ్ మేళా

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు అర్హత సర్టిఫికెట్లు, ఆధార్, రెజ్యూమ్‌లతో హాజరు కావాలని కోరారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో బైకిస్టు మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఎస్.రాయవరం మండలం, సర్వసిద్ధి గ్రామానికి చెందిన అడబాల సాయిరాం (58), దాసరి గోవింద్ ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై సర్వసిద్ధి గ్రామం నుండి ఎలమంచిలి మీదుగా అనకాపల్లి వైపు వెళ్తున్నారు. కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద ఉదయం 10 గంటల సమయంలో జంక్షన్ క్రాస్ చేస్తుండగా తుని వైపు నుండి అనకాపల్లి వైపు వెళ్తున్న ఏపీ 27వి 7265 నెంబర్ గల లారీ వారిని వెనుక నుండి ఢీకొట్టింది. దీంతో మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు కిందపడిపోయారు. ఈ సమయంలో అడబాల సాయిరాంపై నుండి లారీ వెళ్లిపోవడం వలన అతనికి బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దాసరి గోవిందుకు ఎటువంటి గాయాలు కాలేదు. ఈ ప్రమాద విషయమై దాసరి గోవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు యలమంచిలి రూరల్ ఎస్ఐ ఉపేంద్ర కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

నర్సరీతో ఉపాధికి భరోసా

10 కుటుంబాలు జీవనం

అచ్చుకునిపాలెంలోని నర్సరీ, ఇన్‌సెట్‌లో సత్యనారాయణ

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని పద్మనాభం పంచాయతీ పరిధి అచ్చుకునిపాలెంలో నర్సరీ నిర్వహిస్తూ సుమారు 10 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. సత్య దేవా నర్సరీని 2004లో రామసింగు సత్యనారాయణ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ నర్సరీ ద్వారా ఆయన ఉపాధి పొందడంతోపాటు రోజువారీ కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. ఆ నర్సరీలో సుమారు సంవత్సరం నుండి రెండేళ్ల మధ్య వయసుతో అంటుకట్టిన మామిడి మొక్కలు ప్రస్తుతం వెయ్యి ఉన్నాయి. నీలగిరి మొక్కలను ఏటా పది లక్షలు పైబడి అమ్మకాలు సాగిస్తారు. ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలను కూడా పెంచి అమ్మకాలు చేస్తున్నారు. వేప, జామి, నేరేడు, కొబ్బరి మొక్కలను భారీ స్థాయిలో పెంచి అమ్మకాలు చేస్తున్నారు. వీటి నిర్వహణకు రోజుకు ముగ్గురు కూలీలు పనిచేస్తున్నారు. ప్రతిరోజు ఈ నర్సరీలో మొక్కలు కొనుగోలుకు విశాఖపట్నం, విజయనగరం, తగరపువలస, ఎస్.కోట, శ్రీకాకుళం తదితర జిల్లాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వస్తూ ఉంటారు. అనంత పద్మనాభ స్వామి కొండకు వెళ్లే మార్గంలో ఈ నర్సరీ ఉండటం వల్ల స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్కరూ నర్సరీకి వెళ్లి మొక్కలను పరిశీలించి, అవసరమైన వారు మొక్కలను కొనుగోలు చేస్తున్నారు.

పెన్షనర్స్ డేను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -తగరపువలస : ఈ నెల 17 తేదీన నిర్వహించే పెన్షనర్స్ డేను విజయవంతం చేయాలని కానూరు రాంబాబు పిలుపునిచ్చారు. జిఆర్.భవన్‌లో చిట్టివలస జూట్ మిల్లు పెన్షనర్, పిఎఫ్ ప్రాంతీయ ఆల్ పెన్షనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర నాయకులు ఇచ్చే పిలుపుమేరకు పోరాటం నడిపించాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి దామోదర్ బాబాజీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ పెన్షనర్లపై చిన్న చూపు చూస్తున్నాయని విమర్శించారు. ప్రజా ప్రతినిధులు స్పందించాలని డిసెంబర్ 9, 10 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని, పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మోర అప్పలరాజు మాట్లాడుతూ, పెన్షన్ సభ్యులకు రైల్వే ప్రయాణ చార్జీల్లో రాయితీ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దల్లి రాంబాబు ఎం.రామారావు, పోతురాజు, లక్ష్మణరావు, సన్నిబాబు, సూరిబాబు పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి- తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఏఐసిటి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన పోస్టర్‌ను అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆన్ హైడ్రోజన్ ఎనర్జీ ఇన్ ఇండియన్ లాంగ్వేజెస్ అవేర్నెస్ అండ్ ఇన్నోవేషన్‌పై నిర్వహిస్తున్నారు. హైడ్రోజన్ ఎనర్జీ సిస్టమ్స్ వాటి అనువర్తనాలపై అవగాహన కల్పించనున్నట్లు ముత్తంశెట్టి తెలిపారు. వర్క్‌షాప్ తెలుగు భాషలో ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, ఎ.చంద్ర శేఖర్, జి.సత్యనారాయణ, షేక్ హిదయతుల్లా పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యం : గంటా

ప్రజాశక్తి - ఆనందపురం : చదువుతో పాటు క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం హైస్కూల్‌లో అండర్-17 జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలను గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే నైపుణ్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, తహశీల్దార్ శ్రీనుబాబు, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, తాత్రాజు అప్పారావు, బిఆర్‌బి.నాయుడు, గాడు వెంకటప్పడు, గండ్రెడ్డి సోమినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తిపై కత్తితో దాడి

ప్రజాశక్తి -గాజువాక : వ్యక్తిపై కత్తితో దాడిచేసిన ఘటన నాతయ్యపాలెంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... నాతయ్యపాలెం బస్టాప్ వెనక దొడ్డి వెంకటరమణ నివాసముంటూ మద్యం విక్రయిస్తూ ఉంటాడు. రైల్వే ట్రాక్‌పై ఉన్న రెల్లి కాలనీకి చెందిన ప్రసాద్ మద్యాన్ని అరువు అడిగారు. దానికి వెంకటరమణ నిరాకరించడంతో ప్రసాద్‌తోపాటు మరో ఇద్దరు కలిసి కత్తితో దాడి చేశారు. వెంకటరమణ తీవ్ర గాయాలపాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దోపిడీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి -తగరపువలస : భీమునిపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ డ్రైవర్‌పై దాడి చేసి రూ.8,000 దోపిడీ చేసిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. సాలూరు నుండి మొక్కజొన్న లోడుతో రాజమండ్రి వైపు లారీ బయలుదేరింది. 15వ తేదీన రాత్రి 1గంటల సమయంలో భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కాలేజీ వద్ద లారీని ఆపి క్యాబిన్‌లో డ్రైవర్ పడుకున్నాడు. ఆ సమయంలో ఇద్దరు వ్యక్తులు లారీ క్యాబిన్‌లోకి ప్రవేశించి డ్రైవర్‌పై దాడి చేసి రూ.8 వేల నగదు దోపిడీ చేసి కొంత దూరంలో ఉన్న ఆటోలో మూడో వ్యక్తితో కలిసి పారిపోయారు. పెందుర్తి మండలం పినగాడికి చెందిన డ్రైవర్ కచ్చల విష్ణుమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేపట్టారు. క్రైమ్ ఎస్ఐ సూర్యప్రకాశరావు దర్యాప్తు చేసి తగరపువలస కొండపేటకు చెందిన బొట్ట అప్పన్న, షేక్‌హుస్సేన్, వెంకటేశ్వరకాలనీకి చెందిన కొప్పు చిట్టిబాబును గురువారం అరెస్టుచేశారు. ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తగరపువలస : తగరపువలస మెయిన్ రోడ్ జంక్షన్‌లో రోడ్డు దాటుతుండగా ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొని జంప అచ్యుతరావు (32) మృతి చెందారు. రాజాం ప్రాంతానికి చెందిన అచ్యుతరావు ప్రస్తుతం తగరపువలసలో నివాసముంటున్నారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక జోడుగుల్ల సమీపంలో ఉన్న బిటిఆర్ డిఫెన్స్ అకాడమీలో ఫ్యానుకు ఉరేసుకొని ఓ విద్యార్థి అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన పత్తిపాటి వీరబాబు (19) సబ్బవరం రేంజర్స్ డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ పూర్తిచేసి, బిటిఆర్ డిఫెన్స్ అకాడమీలో ఉద్యోగం కోసం శిక్షణ తీసుకుంటున్నాడు. గురువారం ఇంటికి వెళ్లానని సెలవు ఇవ్వాలని బిటిఆర్ అకాడమీ యాజమాన్యాన్ని వీరబాబు కోరాడు. దీంతో ఆయన రూమ్‌లో ఉన్న మిగిలిన 21 మంది విద్యార్థులు గురువారం వేకువజామున పిటి ట్రైనింగ్‌కు వెళ్లిపోయారు. ఆ సమయంలో వీరబాబు రూమ్‌లో ఉండిపోయి ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందాడు. దీనిపై డిఫెన్స్ అకాడమీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటన స్థలాన్ని పరవాడ డిఎస్‌పి విష్ణు స్వరూప్ పరిశీలించారు. విద్యార్థి మృతి పట్ల పలు అనుమానాలు ఉండడంతో క్లూస్ టీం మృతుని రూమ్‌లో వేలిముద్రలు సేకరించారు. ఉద్యోగం శిక్షణకు వచ్చి వీరబాబు మృత్యువాత పడడంతో ఆయన కుటుంబీకులు శోకసంద్రంలో మునిగి పోయారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ జి.రామచంద్రరావు తెలిపారు.

48 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని అచ్చెర్ల జంక్షన్ వద్ద గురువారం 48 కిలోలు గంజాయి (20 పేకెట్లు)ను పట్టుకున్నట్లు కశింకోట సిఐ అల్లు స్వామినాయుడు గురువారం తెలిపారు. ఈగల్ టీమ్ సమాచారం మేరకు ఎస్ఐ లక్ష్మణరావు పోలీసులు సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా, అటుగా వస్తున్న ఏపి31బిటి -2489 నెంబర్ గల మారుతి సుజికి కారును తనిఖీ చేశారు. అందులో 48 కిలోల గంజాయి పట్టుబడింది. కారును, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం దుచ్చిర్తి గ్రామానికి చెందిన అక్కపల్లి సుధాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. గూడెం కొత్త వీధి మండలం, డి.కొత్తూరుకు చెందిన సలాం రాజుపడాల్ పరారయ్యాడు. ఈ దాడుల్లో కానిస్టేబుల్లు ఎం.శ్రీనివాసరావు, హెచ్.శ్యామ్‌ప్రసాద్, హోమ్ గార్డ్ కె.రామకృష్ణ పాల్గొన్నారు. పరారీలో ఉన్న నిందితుని కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చెప్పారు.

IN THE HONOURABLE COURT OF THE JUDGE: FAMILY COURT AT VISAKHAPATNAM
I.A 551/2025 in FCOP 1394/2021

Between:
P.Bhanu Kishore ... Petitioner
And:
P.Kiranmayee ... Respondent
To:
P.Bhanu Kishore, S/o P.Uma Maheswara Rao, Hindu, aged 40 years, residing at Flat No.D-4, Beach Garden Apartments, Maharanipeta, Visakhapatnam.
...Respondent/Defendant

పబ్లికేషన్ (ప్రకటన)

పై నెంబరు దావాలో మీరు వాది/ప్రతివాది అయ్యి ఉన్నారు. పైనుదహరించిన నెంబరు ఐ.ఏ.నెం.551/2025 (Order-IX Rule-13) ఇన్ ఎఫ్.సి.ఓ.పి.1394/2021లో కోర్టు వారు మీపై ఆర్డరు జారీ చేయడం జరిగినది. సదరు కేసులో మీ పై ఎన్నిసార్లు నోటీసు పంపినను మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు ఇచ్చుటకు ఆర్డరు చేసియున్నందున, మీరు **తే.21-11-2025దిన** సదరు కోర్టువారి ముందు **ఉదయం10:30 గం॥కు** వ్యక్తిగతంగా గాని, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరయ్యి మీకు గల వాదోప వాదనలు మరియు ఆక్షేపణలు అభ్యంతరములు తెలియపరచు కోవలసిందిగా కోరడమైనది. లేని యెడల ఈ పరోక్షమున తీర్పాణము జరుపబడును.

CHITTELLA RAVI
G.MADHAVI
Advocates, D.No.1-120-9, Sector-12, MVP Colony, Visakhapatnam-530017
Visakhapatnam Cell No.7569071237
Dt. 6-11-2025

IN THE HONOURABLE COURT OF THE JUDGE: FAMILY COURT AT VISAKHAPATNAM
I.A 550/2025 in FCOP 1394/2021

Between:
P.Bhanu Kishore ... Petitioner
And:
P.Kiranmayee ... Respondent
To:
P.Bhanu Kishore, S/o P.Uma Maheswara Rao, Hindu, aged 40 years, residing at Flat No.D-4, Beach Garden Apartments, Maharanipeta, Visakhapatnam.
...Respondent/Defendant

పబ్లికేషన్ (ప్రకటన)

పై నెంబరు దావాలో మీరు వాది/ప్రతివాది అయ్యి ఉన్నారు. పైనుదహరించిన నెంబరు ఐ.ఏ.నెం.550/2025 (Section-5 of Limitation Act) ఇన్ ఎఫ్.సి.ఓ.పి.1394/2021లో కోర్టు వారు మీపై ఆర్డరు జారీ చేయడం జరిగినది. సదరు కేసులో మీపై ఎన్నిసార్లు నోటీసు పంపినను మీరు అందుకోనందున, సదరు కోర్టు వారు మీపై పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు ఇచ్చుటకు ఆర్డరు చేసియున్నందున, మీరు **తే.21-11-2025దిన** సదరు కోర్టువారి ముందు **ఉదయం10:30 గం॥కు** వ్యక్తిగతంగా గాని, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరయ్యి మీకు గల వాదోప వాదనలు మరియు ఆక్షేపణలు అభ్యంతరములు తెలియపరచు కోవలసిందిగా కోరడమైనది. లేని యెడల ఈ పరోక్షమున తీర్పాణము జరుపబడును.

CHITTELLA RAVI
G.MADHAVI
Advocates, D.No.1-120-9, Sector-12, MVP Colony, Visakhapatnam-530017
Visakhapatnam Cell No.7569071237
Dt. 6-11-2025

గౌరవ మోటారు ఏక్సిడెంట్ క్లైమ్స్ ట్రిబ్యునల్ కమ్ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టులో
MVOP 3/2022

బిట్వీన్ :- గారి నవీన్ .....పిటీషనర్/వాది
ఎండ్ :- ముస్సీర్ పర్వేజ్ మరియు ఇతరులు .....రెస్పాండెంట్/ప్రతివాది

టు,
R5. ఉప్పలపాటి నాగసుదీప్తి D/o జగన్నాధరాజు, డోర్ నెం. 32-10-49/3, మాన్‌సూన్ వెంకటేశ్వర కాలనీ, శీలానగర్, గాజువాక, విశాఖపట్నం.

Summon Notice

పై నెంబరు కోర్టులో 21-11-2025న వాయిదా వుంది. 5వ ప్రతివాది అయిన మీరు వ్యక్తిగతంగా గాని మీ లాయరు గారి ద్వారా కాని **తే21-11-2025 తేదీన ఉ॥ 10-30 గం॥లకు** పై కేసుకు సంబంధించిన మీ వద్దగల డాక్యుమెంట్లతో పై కోర్టునందు హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షంలో గౌరవ కోర్టువారు కేసును విచారించి తగిన ఆర్డరు మంజూరు చేయగలరు.

కాళ్ల సన్యాసిరావు
న్యాయవాది,
జరజాపుపేట గ్రామం,
నెల్లిమర్ల మండలం,
విజయనగరం జిల్లా

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL AT VIZIANAGARAM
O.S. 21/2024

Between:
Sri. Pisini Appala Naidu and Another ......Plaintiffs
And:
Sri. Pisini Shankar rao and others .....Defendants

Notice to Defendant 10

D10. Bantupalli Sridevi S/o Jagadeeswara rao, House wife, Aged About 32 years, D.No 31-9-23/1, Allipuram, Bangaramma Metta, Visakhapatnam town and District.

The plaintiffs filed the Above suit for partition of the plaint schedule lands and you are intentionally did not received the notices hence this publication the above mater posted for your appearances on **10-11-2025 at 10:30-AM** Before the above Hon'ble court either personally or through an advocate duly authorized by you if fails to appear on 10-11-2025 the mater will be decided in your absence basing on the material available on record.

SARIKA HARIBABU
Advocate, MIG 71,
Lakshmi Nivasam,
Alakananda Colony,
Vizianagaram
Ph 8919146166

బిటి రోడ్డుపై తేలి ఉన్న చిరు రాళ్లు

బిటి రోడ్డుపై చిరు రాళ్లు

- జారిపడిపోతున్న వాహనదారులు

ప్రజాశక్తి- ములగాడ : పారిశ్రామిక ప్రాంతంలో రహదారులన్నీ గోతులుగా మారాయి. ఇటీవలే వేసిన బిటి రోడ్లపై చిరు రాళ్లురేగడంతో వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రహదారులపై అధికారులు పర్యవేక్షణ లేక ఇటువంటి దుస్థితి తలెత్తుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారులపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్తు లైట్లు లేక గోతులు కనబడక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి సరిచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

గాలి మేడను పునర్నిర్మించాలని వినతి

ప్రజాశక్తి -భీమునిపట్నం : చారిత్రక ప్రాధాన్యాన్ని తెలిపే గాలి మేడను పునర్నిర్మించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి పత్రం అందజేశారు. నగరంలోని ఎంవిపి.కాలనీలో ఉన్న అతని నివాసంలో గురువారం కలిసి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. సముద్ర తీరంలో నిర్మించిన గాలి మేడ పురాతనమైనది కావడంతో కొన్నేళ్ల కిందట కూల్చేశారని, దాన్ని జ్ఞప్తికి తెచ్చేలా అదే నమూనాలో పునర్నిర్మించాలని కోరారు.

వసతి గృహ భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్ కళాశాలకు సమీపంలో పిఎం అజయ్ పథకం కింద మంజూరైన రూ.4.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలుర వసతి గృహ భవన నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. హాస్టల్ భవనాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సి ఒమ్మి అయ్యప్పనాయుడు, ఎంపిడిఒ కెవి.నరసింహారావు, డిఇఇ నాగసత్యనారాయణ, ఎఇ శ్రావణి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, నాయకులు గొలగాని నరేంద్ర కుమార్, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పడు పాల్గొన్నారు.

'శ్రీబాసర' విద్యార్థికి సిల్వర్ మెడల్

ప్రజాశక్తి -తగరపువలస : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన ఇంటర్ కాలేజ్ గేమ్స్ పోటీలో పవర్ లిఫ్టింగ్ బాలుర విభాగంలో శ్రీ బాసర డిగ్రీ కళాశాల విద్యార్థి ఎం.సోమశంకర్ సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ పూడి రమేష్ తెలిపారు. విద్యార్థిని ప్రిన్సిపల్ సిహెచ్.సురేష్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ఆనందపురం : ఆనందపురం బోని రోడ్డులో పంతులుగారి తోటలో వైసిపి భీమిలి నియోజకవర్గ కార్యాలయాన్ని సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కార్యకర్తలకు వైసిపి అండగా ఉంటుందన్నారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తా కృషిచేయాలని కోరారు. సమస్యలను కార్యకర్తలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరి సహస్ర, గంర్రెడ్డి శ్రీనివాసరావు, కోరాడ వెంకట్రావు, బంక సత్యం, మజ్జి వెంకట్రావు, చందక లక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాల భవనానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం వేములవలసలో పాఠశాల భవన నిర్మాణానికి అధికారులు స్థల పరిశీలన చేశారు. వేములవలస సర్వే నంబర్ 39/5లోని ప్రభుత్వ భూమిలో విఆర్ఒ, సర్వేయర్ గురువారం కొలతలు చేపట్టారు. బంటుపల్లి పంచాయతీ పరిధిలోని వేములవలస ఎఫ్‌హెచ్.పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో, కొత్త భవనం నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయడానికి ఈ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ పుష్పలత, సర్వేయర్ అశోక్, నాయకులు రౌతు నాగరాజు, బంటుపల్లి గోవిందరావు, దొంతల అప్పలరాజు పాల్గొన్నారు.

అదాని సిమెంట్ అనుమతులు రద్దు చేయాలి

ఆటోజాతాలో వక్తలు

ప్రజాశక్తి -యంత్రాంగం

గాజువాక : అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని సిపిఎం నాయకులు ఎన్.రామారావు డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆటో జాతా గురువారం గంగవరం జంక్షన్ నుండి యాతపాలెం, సత్యనారాయణపాలెం, కొంగపాలెం, దిబ్బపాలెం, గోడ్డువానిపాలెం, దల్లివానిపాలెం, కోనవాణిపాలెం, వియ్యపువానిపాలెం, సమతానగర్‌లో సాగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల పది లక్షల మంది ప్రాణాలు ప్రమాదంలో పడతాయని తెలిపారు. గాజువాక ఎడారిగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నమ్మి రమణ, యు.సోమేష్, సురేష్ పాల్గొన్నారు .

ఉక్కునగరం : అంబుజా సిమెంట్‌ను వ్యతిరేకిస్తూ వడ్లపూడి, కూర్మన్నపాలెం తదితర ప్రాంతాలలో ఆటో జాతా నిర్వహించారు. సిపిఎం స్టీల్ జోన్ కమిటీ సభ్యులు వీరస్వామి, నానాజీ మాట్లాడుతూ, అంబుజా సిమెంట్‌ను వ్యతిరేకిస్తూ అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లే సిమెంట్ ఫ్యాక్టరీలు వద్దని చెప్పన్నా పట్టించుకోలేని పరిస్థితిలో పాలకులు ఉన్నారని విమర్శించారు.

ఆటో జాతా ద్వారా ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- గాజువాక : ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ కార్యదర్శి ఎన్‌వికె.పరుశురాం అన్నారు. జన విజ్ఞాన వేదిక కూర్మన్నపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన చెకుముకి సైన్స్ సంబరాలు కూర్మన్నపాలెంలోని బికాన్స్ గ్లోబల్ స్కూల్లో గురువారం నిర్వహించారు. వడ్లపూడి, కూర్మన్నపాలెం, దువ్వాడ, అగనంపూడి, లంకెలపాలెం పరిసర ప్రాంతాల్లోని 25 హైస్కూళ్ల నుండి 8, 9, 10 తరగతుల విద్యార్థులు సుమారు 100 మంది హాజరయ్యారు. జెవివి జోన్ అధ్యక్షులు కెవి.సత్యనారాయణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో బికాన్స్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ తెరిసారాణి చెకుముకి సంబరాల ప్రశ్నాపత్రాలను విద్యార్థులకు అందజేశారు. జిల్లా స్థాయి సంబరాలకు 7 టీములు ఎంపికయ్యాయి. జోనల్ స్థాయిలో మొదటి స్థానంలో ఎబిఎస్ స్కూల్, రెండో స్థానంలో లంకెలపాలెం ప్రాంతానికి చెందిన శాంతి టాలెంట్ స్కూల్, మూడో స్థానంలో రాజీవ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఎవిఎం పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ పోటీల్లో శక్తి ఇంగ్లీష్ మీడియం స్కూల్, న్యూహారిజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కణితి జెడ్‌పి హైస్కూల్, నంగినారపాడు జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు జిల్లా సాయి పోటీలకు ఎంపికయ్యారు. అనంతరం విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

పనులు పూర్తికాకుండానే ప్రారంభమా?

ప్రజాశక్తి- ములగాడ : డాక్‌యార్డు సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెన పునర్నిర్మాణ పనులు పూర్తికాకుండానే ప్రారంభిస్తారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గాజువాక ప్రాంతం నుంచి నగరంలోకి వెళ్లేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉండే రహదారిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ వంతెనను మూసివేయడంతో ప్రయాణికులు ఏడాదిన్నరగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇటీవల పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఈ వంతెనను ఈ నెల 11వ తేదీన ప్రారంభిస్తామని ప్రతికలకు తెలిపారు. కానీ పనులు ఇంకా పూర్తికాలేదని, అసంపూర్తి పనులతో ప్రారంభించేకంటే పనులు పూర్తిచేసి ప్రారంభిస్తే బాగుంటుందని పారిశ్రామిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

గ్రంథాలయ వారోత్సవాలకు కార్యాచరణ

ప్రజాశక్తి -ములగాడ : విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజా ఆదేశాల మేరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించడానికి మల్కాపురం శాఖ గ్రంథాలయం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయి. 14వ తేదీన జాతీయ పతాక ఆవిష్కరణ, జవహర్ లాల్ నెహ్రూ జయంతి, పోటీ పరీక్షల్లో గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై ప్రసంగాలు ఉంటాయి. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, చిన్నారులకు చిత్రలేఖన పోటీలు, 16న 'ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయ ఉద్యమం' అంశంపై చర్చ, విద్యార్థులకు క్విజ్ పోటీ, 17న వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 18న కవి సమ్మేళనం, 19న మహిళా దినోత్సవ సందర్భంగా దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశంపై ప్రసంగం, 20వ తేదీన వారోత్సవాల ముగింపు సమావేశం, బహుమతుల ప్రదానం ఉంటాయని మల్కాపురం గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ వివరించారు. ఈ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, నాయకులు ఎస్.జగదీశ్వరరావు, జి.రాము, పి.రాజబాబు, పి.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ముందు మురుగు నీరు

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని ఆర్‌వి.పురం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధాన గేటు వద్ద మురుగు నీరు ప్రవహిస్తుండటంతో విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేవిడి గ్రామం నుండి అయినాడ వెళ్లే రహదారిలో మార్గమధ్యంలో హైస్కూల్ ఉంది. వర్షం వస్తే నీరు ఎటూ వెళ్లలేక మురుగునీరుగా మారి పాఠశాల ప్రధాన గేటు ముందుగా ప్రవహిస్తోంది. ఈ మురుగు నీటితో ఈగలు, దోమలు ప్రబలుతున్నాయి. దోమకరిస్తే శరీరమంతా దద్దుర్లు, జ్వరాలు వస్తున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు నీటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.

పాఠశాల గేటు ముందు నిల్వ చేరిన మురుగు నీరు

ఇన్ఫోసిస్‌కు 'విశాఖ' విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి- వేపగుంట : విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ఎం.శ్రీజ ఇన్ఫోసిస్ మెగాపుల్ క్యాంపస్ డ్రైవ్‌లో ఉద్యోగం సాధించారు. వార్షిక వేతనం 3.6 ఎల్‌పిఎ అని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినిని కళాశాల ఛైర్మన్ జి సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ జివి.ప్రదీప్‌వర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.తేజస్విని, డాక్టర్ లలిత కుమారి, డిడిపి వర్మ, గాయత్రిరామ్ అభినందించారు

జగన్‌ను కలిసిన కెకె.రాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయంలో విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యకర్తలకు అండగా ఉండాలని, సూపర్ సిక్స్ పథకాలు మోసంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జగన్మోహన్‌రెడ్డి సూచించినట్లు కెకె.రాజు తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై చేపట్టిన సంతకాల సేకరణపై ఆరాతీసినట్లు పేర్కొన్నారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి -గోపాలపట్నం : గోపాలపట్నం వైఎస్ఆర్ కాలనీ సర్వే నెంబర్ 124/3 డి 2, 122/1లో భూములపై మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇతర సిబ్బంది సర్వే చేశారు. సర్వే నెంబర్ 124/3 డి 2లో 376 చదరపు గజాలు యుఎల్‌సి ల్యాండ్, సర్వే నెంబర్ 122/1లో 394 చదరపు గజాలు ప్రభుత్వ భూమి (గెడ్డ)గా గుర్తించి, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రహరీ నిర్మించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు.

డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి -గాజువాక : రామచంద్రనగర్ డంపింగ్ యార్డు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. గాజువాక తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డంపింగ్ యార్డు పరిసరాలలో వ్యర్థాల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గమనించి జివిఎంసి అధికారులను విజయవాడ కార్పొరేషన్ కార్యాలయానికి రావాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, 73వ వార్డు అధ్యక్షులు సింగూరి అనంత్ పాల్గొన్నారు.

గాలి కాలుష్యంతో ఊపిరితిత్తుల కేన్సర్

ప్రజాశక్తి - ఆరిలోవ : పొగత్రాగేవారిలో మాత్రమే కాకుండా గాలి, పర్యావరణ కాలుష్యానికి గురయ్యే వారు కూడా ఊపిరితిత్తుల కేన్సర్ బారిన పడే అవకాశముందని మెడికవర్ హాస్పిటల్స్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రమావత్ దేవ్ తెలిపారు. ఊపిరితిత్తుల కేన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకొని గురువారం అవగాహన ప్రకటన విడుదల చేశారు. 70 శాతం కంటే ఎక్కువ కేసులు మూడవ దశ లేదా అంతకంటే ముందరి దశలోనే గుర్తించగలుగుతున్నట్లు వివరించారు. ఈ వ్యాధిని తొలి దశలో గుర్తించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. లోడోస్ సిటీ స్కాన్లు, నిరంతర శ్వాస సమస్యలను సమయానికి పరిశీలించడం వల్ల ముందస్తు నిర్ధారణ సాధ్యమవుతుందని తెలిపారు.

ఆకట్టుకుంటున్న అనకాపల్లి పుస్తక మహోత్సవం

- సందర్శకుల తాకిడి

- నేడే ఆఖరి రోజు

పుస్తక ప్రదర్శనలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎన్‌టిఆర్ స్టేడియంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన 1వ అనకాపల్లి పుస్తక మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంటుంది. పుస్తక మహోత్సవానికి గురువారం సందర్శకుల తాకిడి పెరిగింది. శుక్రవారం పుస్తక మహోత్సవానికి ఆఖరి రోజు కావడంతో పలు పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పుస్తకాలను చూసి ఆనందం వ్యక్తం చేసారు. అనకాపల్లి పట్టణ ప్రాంత ప్రజలు ఉత్సాహంగా పుస్తకాలు కొనుగోలు చేసారు. ప్రజల స్పందనకి అనుగుణంగా పుస్తక మహోత్సవాన్ని నవంబర్ 7 వరకు కొనసాగిస్తున్నామని నిర్వాహకులు ప్రకటించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అనకాపల్లి ప్రజలకు ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని కల్పించినందుకు నిర్వాహకులను అభినందించారు. కలెక్టర్ సుందరయ్యపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడి వారు కొనుగోలు చేసిన పుస్తకాల గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి రోజూ ఒక పుస్తకం చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య ఈ సందర్భంగా 100 పబ్లిషర్లు కలిసి దాదాపు 1,00,000 పుస్తక శీర్షికలను ప్రదర్శిస్తున్నామని కలెక్టర్కు వివరించారు.

శివానాగేశ్వరరావు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు ప్రాంగణంలోని వడ్డాది పాపయ్య వేదికపై విద్యార్థులకులో కాస్ట్- నో కాస్ట్ సైన్స్ ప్రయోగాలు డెమో నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 8 వరకు ఆంధ్ర పద్య కవితా సదస్సు జరిగింది. "పద్య కవిత, పద్యం దాని విశిష్టత" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెరుగుమిల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కె.కోటారావు, శిష్టా తమ్మిరాజు, బుద్ధ వీరునాయుడు, కోరాడ అప్పలరాజు, శర్మ, ప్రసాద్, పద్యాల విశిష్టతను తెలియజేశారు.

సదస్సులో పాల్గొన్న కవులు, రచయితలు

నేడే చివరి రోజు

అనకాపల్లి పుస్తక మహోత్సవం శుక్రవారంతో ముగియనుంది. అనకాపల్లి ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పుస్తకప్రేమికులు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కె.కోటపాడు : ధాన్యం సేకరణకు పౌర సరఫరాల శాఖ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆ శాఖ మేనేజర్ పి.జయంతి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మాడుగుల నియోజకవర్గంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, టెక్నికల్ సహాయకులు, ప్రోక్యూర్మెంట్ ఏజెన్సీలతో అవగాహన, శిక్షణ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ ఒకటి నుండి రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని తెలిపారు. టెక్నికల్ సహాయకులు శాంపిల్స్ సేకరించి తేమ శాతాల్లో తేడా రాకుండా చూస్తారని చెప్పారు. రైతు సేవా కేంద్రాల్లోను, మిల్లర్ల వద్ద బ్లూటూత్‌తో పనిచేసే ఒకే బ్రాండ్‌కి చెందిన తేమయంత్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ధాన్యం మిల్లుకు చేరిన వెంటనే రైతుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. నాలుగు మండలాల వ్యవసాయాధికారులు సోమశేఖర్, కృష్ణవేణి, కాంతమ్మ, అనసూయ పాల్గొన్నారు.

సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి-మధురవాడ : గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడటంపై యువతకు అవగాహన కలిగించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా విభాగం (ఎన్ఎస్ఎస్), గీతం ఆస్పత్రి వైద్య నిపుణుల సహకారంతో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండె కొట్టుకోవడం ఆగిపోయిన సందర్భాలలో మెదడుకు ఆక్సిజన్‌తో కూడిన రక్తన్ని ప్రసారం చేసి ప్రాణాలు కాపాడటంలో సిపిఆర్ ఉపయోగాలను వైద్యులు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌విజి.రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వేదుల భరద్వాజ, డాక్టర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సిపిఆర్‌పై శిక్షణ ఇచ్చారు.

శ్రమదానంతో తుప్పల తొలగింపు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో మాడుగుల నియోజకవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం శ్రమదాన కార్యక్రమం జరిగింది. గ్రామంలోని శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయం నుంచి సిమెంట్ రోడ్డువరకు ఇరువైపులా పెరిగిపోయిన చెట్లు, తుప్పలు, పొదలను తొలగించారు. కార్యక్రమంలో గల్లా అప్పారావు, అచ్చం నాయుడు, బుగత శ్రీను, సియదల రాము, బుగతప్పారావు, జి. రామారావు, ఈశ్వరరావు, చిట్టిబాల బంగారమ్మ, కడిమి చల్లయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-కె.కోటపాడు : కె.కోటపాడు అయ్యన్న జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల వారంరోజుల సేవా కార్యక్రమాలు జోగన్నపాలెం, కింతాడ గ్రామాల్లో కొనసాగుతున్నాయి. ఆరవ రోజు గురువారం ప్రోగ్రాం అధికారి సీముసురు రమణ, గాడి అప్పారావు ఆధ్వర్యంలో కింతాడ, జోగన్నపాలెం గ్రామాల్లో రక్షిత నీటి పథకం, బావులను వాలంటీర్లు క్లోరినేషన్ చేశారు. కలుషిత నీటిని తాగవద్దని, రక్షిత నీటినే వినియోగించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాస ఉత్సవాల్లో పీలా

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక సుంకరమెట్ట శ్రీసత్యనారాయణస్వామి, శ్రీసూర్యనారాయణ స్వామి దేవస్థానంలో అక్టోబర్ 22 నుంచి నవంబర్ 20 వరకు జరిగే కార్తీక మాస మహోత్సవాల సందర్భంగా చైర్మన్ బొడ్డేడ మురళి ఆహ్వానం మేరకు ఎపి అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్టర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ గురువారం హాజరయ్యారు. స్వామివారి దర్శనం అనంతరం పీలాకు చైర్మన్ బొడ్డేడ మురళి, ఈవో బి.మురళీకృష్ణ సాలువ వేసి ఫోటోతో సత్కరించారు. అనంతరం దేవస్థానంలో నూతనంగా గ్రోటింగ్ పనులను పీలా గోవింద చేతుల మీదగా ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి కసింకోట మండల అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు సూరిశెట్టి బల్లమ్మ, దొడ్డి భరత్, తురకలపూడి ఈశ్వరరావు, తమ్మిరాజు మల్లికార్జునరావు, మారిశెట్టి అరుణ భాస్కర్, రేబాక లక్ష్మీ ఈశ్వరరావు, కైచర్ల నరసమ్మ, అనపర్తి శంకర్రావు, విద్యాసాగర్ పాల్గొన్నారు.



పీలా గోవిందును సత్కరిస్తున్న మురళి తదితరులు

పేదలకు వైద్య విద్యను దూరం చేస్తున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సతీమణి నివేదిత విమర్శించారు. ఈ చర్యను విమర్శిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద ప్రజలకు వైద్యాన్ని, వైద్య విద్యని అందుబాటులోకి తేవాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం మొత్తం మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేసి ఆంధ్రా వైద్య విద్యార్థులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొడ్డేడ శివ, మందపాటి జానకి రామరాజు, బొడ్డేడ దుర్గ లక్ష్మి, మలసాల కుమార్ రాజా, కెఎం నాయుడు, కొణతాల మురళి, కోరుకొండ రాఘవ, వేగి త్రినాథ్, దండ జ్ఞాన దీప్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో తనిఖీ

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి సబ్ జైలును జైళ్ళశాఖ కోస్తాంధ్ర ప్రాంతీయ అధికారి ఎంఆర్.రవికుమార్(డిఐజి) గురువారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేసి, ఖైదీల యోగ క్షేమ సమాచారలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట విశాఖపట్నం జైలు అధికారి జి.వెంకటరమణ, డిఎస్‌జేఓ జైలర్ డి రాజు, యలమంచిలి సబ్ జైలు సూపరింటెండెంట్ ప్రసాద్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శివారు బంగారయ్యపేటలో చేనేత కార్మికులకు మొంథా తుఫాన్ కారణంగా మధ్యాంతర భృతి కింద 18 మందికి నిత్యాసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. ఒక్కో కుటుంబానికి 50 కిలోలు బియ్యం, కిలో పంచదార, కిలో కందిపప్పు, లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళదుంపలు అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఉల్లింగల రమేష్, కర్రి సత్య నారాయణ, గల్లా రాజు, ఆంద్ర ప్రసాద్, పుర్రె నరసింగరావు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

రోలుగుంట సూరి సినిమాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-సబ్బవరం : గ్రామీణ వాతావరణంలో పల్లెటూరి కథా నేపథ్యంలో వెండితెరపైకి నిజమైన సంఘటనలను చిత్రీకరించిన 'రోలుగుంట సూరి' సినిమాను విజయవంతం చేయాలని ఆ సినిమా డైరెక్టర్ అనిల్ కుమార్ పల్లా కోరారు. స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు చిన గొల్లలపాలెం నివాసిగా ఉండి గత 20 సంవత్సరాలుగా సినీ పరిశ్రమలో పలు చిత్రాల నిర్మాణాలలో వివిధ విభాగాలలో పనిచేసి డైరెక్టర్‌గా గతంలో 'బైలంపూడి' సినిమాను తెరకెక్కించినట్లు తెలిపారు. తాను దర్శకత్వం వహించిన రెండో సినిమాగా 'రోలుగుంట సూరి' సినిమాను సబ్బవరంకి చెందిన తన సోదరుడు నాగార్జున పల్లాను హీరోగా ఆధ్యారెడ్డి, భావన హీరోయిన్లుగా తపస్వి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పల్లా చాందిని నిర్మాతగా రోలుగుంట సూరి సినిమాను నిర్మించినట్లు తెలిపారు. ఈ సినిమా ఈనెల 14న విడుదలకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విశాఖ ఉమ్మడి జిల్లాలలో తాళ్లపాలెం, నర్సింగబిల్లి, రోలుగుంట ప్రాంతాలలో ఈ సినిమా షూటింగు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విలన్ బ్రహ్మానంద రెడ్డి, స్థానిక టిడిపి నేత రోమాల చంద్రశేఖర్, పల్లా సత్యనారాయణ, అసిస్టెంట్ ఫైట్ మాస్టర్ కోన సంతోష్ కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని తెనుగుపూడి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4న కె.కోటపాడు మండలం పాతవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్-14 వాలీబాల్ పోటీలలో 8వ తరగతి విద్యార్థి జి.జస్వంత్, 9వ తరగతి విద్యార్థి సిహెచ్ అశోక్ రాణించి బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.విక్టర్‌పాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 27 నుంచి చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో జరుగుతాయన్నారు. విద్యార్థులను, వారికి తర్ఫీదు చేసిన పిఈటి తరుణ్, పీడీ ఉమామహేష్‌ను ప్రిన్సిపాల్ విక్టర్ పాల్, పాఠశాల సిబ్బంది, స్కూల్ కమిటీ చైర్మన్ ఇరటా నరసింహామూర్తి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జస్వంత్, అశోక్

మైహోం యూనిట్‌కు ఫైవ్‌స్టార్ గుర్తింపు

ప్రజాశక్తి - యలమంచిలి : ములకలాపల్లి మైహోం సిమెంట్ యూనిట్‌కు బ్రిటిష్ కౌన్సిల్ ఇటీవల ప్రకటించిన ఫైవ్‌స్టార్ గుర్తింపు గర్వకారణమని యూనిట్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్ బి.రామస్వామి ప్రకటించారు. త్వరలోనే ఈ పతకాన్ని అంతర్జాతీయ వేదికపై అందుకుంటారని తెలిపారు. గురువారం ఫ్యాక్టరీ ఆవరణలో ఉత్పత్తి ప్రారంభించి 17 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిమెంట్ రంగం ఎదుర్కొంటున్న ఆటుపోట్లు, పోటీ గురించి ఆయన వివరించారు. ఎన్ని ఒడిదొడుకులున్నా మండలంలోని ములకలాపల్లి గ్రైండింగ్ యూనిట్ ఈ ఏడాది ఉత్పత్తి రికార్డు స్థాయిలో 12 లక్షల టన్నులకు చేరిందని వెల్లడించారు. 17 ఏళ్లుగా ఎటువంటి ప్రమాదాలు జరగని కర్మాగారంగా నిలవడంలో సేఫ్టీ విభాగంలో అత్యుత్తమ గోల్డెన్ పీకాక్ అవార్డు పొందిందని తెలిపారు. మరో సీనియర్ మేనేజర్ (పర్సనల్) శ్రీనివాసరావు మాట్లాడుతూ 20లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్రారంభమైన రానున్న రోజుల్లో 15 లక్షల టన్నుల సామర్థ్యాన్ని దాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ వెంకట్రావు, సతీశ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గొర్రెలు మృతి

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని బంగారయ్యపేట గ్రామంలో గొర్రెలు నోటి కురుపులు, నోటి నుండి సొంగ రావడం వంటి కారణాలతో మృత్యువాత పడుతున్నాయి. వారంలో మాలినాయుడు కుటుంబానికి చెందిన సుమారు 20 జీవాలు మృతి చెందాయి. ఇప్పుడు కొన్ని జీవాలు అనారోగ్యంతో ఇంటి పరిసరాల్లో వున్నాయి. పశు వైద్యాధికారులు పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని పెంపకందారులు కోరుతున్నారు.

కార్తీకమాస వనభోజన మహోత్సవం

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి ఎంపిడిఓ ఆధ్వర్యంలో మండలం పరిషత్ కార్యాలయ సిబ్బంది మొత్తం కలిసి లైన్ కోత్తురు గ్రామంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు. సిబ్బందిని ఉత్సాహ పర్చేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కొండలరావు, తహసీల్దార్ వరహాలురావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద రాజు, ఎఈ (ఎలక్ట్రికల్) కనకరాజు, ఏపిఓ, ఏపీఎం, ఐసిడిఎస్, సీడీపీఓ, మండల స్థాయి సిబ్బంది, అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని వాకపల్లి గ్రామంలో ఉన్న చందన వ్యాలీ గార్డెన్స్‌లో గురువారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు పిక్నిక్ జరిగింది. స్నేహపూర్వక వాతావరణంలో రోజంతా హాయిగా గడిపారు. మధ్యాహ్నం వన భోజనాలు ఏర్పాటు చేశారు. పురుష ఉద్యోగులకు క్రికెట్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు, మహిళా ఉద్యోగులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎంపీడీవో ఎం.వి.సువర్ణరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి డి.వి.లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ భవ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి శ్రావణ్ ఎంపిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాలాబు గ్రామానికి చెందిన శిరగం శ్రావణ్‌కుమార్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న అమరావతిలో జరగనున్న స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ బి.అనురాధ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న శ్రావణ్ నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో అగ్రస్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ అనురాధ, అధ్యాపకులు శ్రావణ్‌ను అభినందించారు.

బాలికలకు తైక్వాండో, కరాటే శిక్షణ

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని కెజిబివిలో బాలికలకు తైక్వాండో, కరాటే, సెల్ఫ్ డిఫెన్స్‌పై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ మృదుల తెలిపారు. ఈ శిక్షణ తరగతులు రుద్రమదేవి డిఫెన్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎంజె రవీంద్రబాబు, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ జమీమా, పాఠశాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చెయ్యపేట మండలం వడ్డాది సబ్ స్టేషన్ పరిధిలో 33 కెవి లైన్ విద్యుత్ లైన్ మరమ్మతులు కారణంగా శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ సోమరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగారుమెట్ట, ఎల్బిపి.అగ్రహారం, లోపూడి, ఎల్.సింగవరం, పొట్టి దొరపాలెం, బుదిరెడ్డిపాలెం, కోమలపూడి, గంటి కొర్లం, బట్టలోవ, నిమ్మలవ తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

సబ్బవరం : సబ్బవరం సబ్ స్టేషన్ 33/11కేవీ మరమ్మతులు కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో శుక్రవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అలాగే 24 గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కొసికోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు సహరించాలని కోరారు.

యలమంచిలి టౌన్ : 33/11 కెవి నరసింగపల్లి సబ్ స్టేషన్, మెలిపాక ఫీడర్ పరిధి, 33/11 కెవి పెదపల్లి సబ్ స్టేషన్ కొక్కిరాపల్లి, పెదపల్లి ఫీడర్, 33/11 కెవి పురుషోత్తపురం సబ్ స్టేషన్ రేగుపాలెం ఫీడర్ పరిధిలో లైన్ మెయింటనెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా తురంగాలపాలెం, జంపాలెం, యాదగిరి పాలెం, మేలిపాక, చుచుకొండ ఏజిఎల్, కొక్కిరపల్లి, వెంకటాపురం, అత్తిలవారి చేలు, మర్రిబంద ఏజిఎల్, పెదపల్లి ఏజిఎల్, పెద్దపల్లి, గొల్లలపాలెం, మంత్రి పాలెం, చిన్న షేకిలపాలెం, పెద్ద షేకిలపాలెం, చిన్నకొక్కిరపల్లి, వెంకటాపురం, కొక్కిరపల్లి, రుక్మిణీపురం, రాంభద్రపురం, పోతిరెడ్డి పాలెం, రేగుపాలెం, వెంకునాయుడుపాలెం, లైన్ కొత్తూరు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మిడ్డేమీల్స్ కార్మికులకు వేతనాలు, బిల్లులు విడుదల చేయాలి

నినాదాలు చేస్తున్న మిడ్డే మీల్స్ కార్మికులు

ప్రజాశక్తి-పరవాడ : మధ్యాహ్న భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులకు బకాయి ఉన్న రెండు నెల వేతనాలు, బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎపి మధ్యాహ్న భోజనం పథకం యూనియన్ (సిఐటియు) మండల నాయకురాలు కె.ఆదిలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని వాడచీపురుపల్లి హైస్కూల్‌లో గురువారం మిడ్డేమీల్స్ కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాడచీపురుపల్లి పాఠశాలలో 420 మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని, కానీ గత రెండు నెలలుగా బిల్లులు, వేతనాలు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పప్పు, నూనె, కూరగాయలు అన్నింటి ధరలు ఆకాశాన్నంటాయని, అయినా తాము ఎంతో కష్టంతో విద్యార్థుల కోసం పెట్టుబడులు పెట్టి సరుకులు కొనుగోలు చేసి, ప్రతిరోజూ ప్రేమతో వండి పెడుతున్నామని చెప్పారు. తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. యూనియన్ మండల గౌరవాధ్యక్షులు పి.మాణిక్యం మాట్లాడుతూ మిడ్డేమీల్స్ కార్మికులకు కనీస వేతనాలు, ఐడెంటిటీ కార్డులు, యూనిఫాం, ప్రమాద బీమా, వైద్య సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కార్యక్రమంలో కె.లక్ష్మి, రత్నకుమారి, సత్యవతి, పార్వతి, మణిలక్ష్మి, నూకాలమ్మ, పైడితల్లి, రత్నం, దేవుడమ్మ పాల్గొన్నారు.

వైసిపి సహకారంతోనే సబ్ స్టేషన్ ఏర్పాటు

ప్రజాశక్తి-కె.కోటపాడు : వైసిపి సహకారంతోనే చౌడువాడలో విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు ఏటుకూరు రాజేష్ తెలిపారు. గురువారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకోవడదనే ఉద్దేశంతోనే సబ్ స్టేషన్ నిర్మాణానికి సహకరించామని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో నాటి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాలతో సబ్ స్టేషన్ కోసం 50 సెంట్లు స్థలాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఆ స్థలం గెడ్డవాగు అని తహసీల్దార్ చెప్పడంతో ఈపీడీసీఎల్ అధికారులు వెనకడుగు వేశారని చెప్పారు. ప్రస్తుతం అదే గెడ్డవాగు స్థలంలో సబ్ స్టేషన్ నిర్మాణం జరిగిందన్నారు. దీనిని తాము వ్యతిరేకిస్తే నిర్మాణం జరిగేదా? అని ప్రశ్నించారు. సర్పంచ్ దాడి ఎరుకునాయుడు వైసిపి నాయకులను విమర్శించడం మంచి పద్ధతి కాదని హితవుపలికారు. గత ప్రభుత్వంలో చౌడువాడ గ్రామానికి జల్ జీవన్ మిషన్ పథకంలో రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.2.22 కోట్లతో పీహెచ్సీ భవనం నిర్మాణం, నాడు -నేడు పథకం కింద రూ.2.2 కోట్లతో స్కూలు భవనం, రూ.2.40 కోట్లుతో మల్లంపాలెం బ్రిడ్జి నిర్మాణం, రూ.21.70 కోట్లుతో వీధి కాలువలు, సిసి రోడ్లకు పనులు వైసిపి ప్రభుత్వంలో పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మొత్తం మీద రూ.30 కోట్లు చౌడువాడ పంచాయతీకి ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరి హయాంలో ఎక్కువ అభివృద్ధి జరిగిందో ప్రజావేదిక ద్వారా తేల్చుకుందామని వారు సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో ఆకుల సాయిప్రసాద్, తనకల అప్పల కోటేశ్వరరావు, కుంచా నాగేశ్వరరావు, రాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్ భవన నిర్మాణ బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మొగలిపురంలో గత ప్రభుత్వంలో నిర్మించిన వెల్నెస్ సెంటర్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కాంట్రాక్టర్ యడ్ల నాయుడు డిమాండ్ చేశారు. ఈ బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఏడాది కాలంగా కాళ్ళు అరిగేలా తిరుగుతున్న నేటికీ బిల్లు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను వైసిపి చెందిన వ్యక్తి కావడం వల్లే గ్రామ సర్పంచ్ గండి అరుణ ఆమె భర్త, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ప్రోద్బలంతో తన బిల్లుల్ని నిరాకరిస్తున్నారని ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మొగలిపురంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులు సుమారు రూ.22 లక్షలతో చేపట్టిన ఈ వెల్నెస్ సెంటర్ భవనం రెండేళ్ల క్రితం పూర్తి చేయగా, అప్పటి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్ రాజ్ దానిని ప్రారంభించారని తెలిపారు. గత ప్రభుత్వంలో సుమారు రూ.14 లక్షల వరకూ బిల్లులు చెల్లించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన రూ.7.50 లక్షలు గతేడాది నవంబర్ 20న గ్రామ పంచాయతీలోని ఎన్ఆర్ఈజిఎస్ ఖాతాకు జమయ్యాయని తెలిపారు. అయితే సర్పంచ్ గండి అరుణ బిల్లులు చెల్లించేందుకు నిరాకరిస్తున్నారని నాయుడు ఆరోపించారు. తాను పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు చేసి ఎండార్స్మెంట్ తీసుకున్నప్పటికీ ఎంపీడీవో పి.పద్మజ తనకు బిల్లులు చెల్లించలేదని వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్ వరకు తీసుకెళ్లినా తనకు న్యాయం జరగలేదన్నారు. దీంతో తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినట్లు వాపోయారు.

గుంతలతో ఇబ్బందులు

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : మండలంలోని వడ్డాది జూనియర్ కళాశాల దగ్గర ప్రధాన రహదారిపై గొయ్యిలో వడ్డాది నుండి రావికమతం వెళుతున్న వ్యాన్ గురువారం దిగబడింది. గతంలో కురిసిన వర్షాలకు రోడ్‌పై భారీగా నీరు చేరడంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పాడ్డాయి. పిక్క డస్ట్‌ను కలిపి రోడ్‌పై వేసి రాకపోకలకు అనుకూలంగా చర్యలు తీసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైనుండి మార్కెట్ యార్డు నుండి వర్షపు నీరు భారీగా చేరి నిలిచిపోవడంతో నీరు పోయే విధంగా రోడ్డుపై నుంచి కాలువగా తీయడంతో ఆ కాలువ గుంతగా మారింది. గుంటలో పడి పలు వాహనాలు పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం సదరు గుంతలో వాహనం పడడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడ్డాయి. పలువురు ద్విచక్ర వాహనదారుల సైతం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. గుంతలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ఉద్యోగుల సేవలకు ప్రశంసలు

ప్రజాశక్తి-అనకాపల్లి : మొంథా తుఫాన్ సమయంలో జిల్లాలో చేపట్టిన రక్షణ, పునరావాస చర్యలను సమర్థంగా నిర్వహించిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రశంసించారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడిన ఆమె, తుఫాను ముందు, అనంతర పరిస్థితుల్లో రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు అత్యంత కృషి చేశారని అభినందించారు. ఈ సందర్భంగా తుఫాన్ రక్షణ చర్యల్లో విశేషంగా కృషి చేసిన ఉద్యోగులను కలెక్టర్ సత్కరించారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవిలను సత్కరించారు. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి సుబ్బలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం

టిడిపి గ్రామ కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని తామరబ్బ, చింతలపూడి పంచాయతీల్లో టిడిపి గ్రామ కమిటీల ఎన్నిక గురువారం జరిగింది. తామరబ్బ గ్రామశాఖ అధ్యక్షుడిగా జడ్జేటి రమణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా మొసలి దేముళ్లు ఉపాధ్యక్షులుగా తొత్తడి మహేష్, కార్యదర్శిగా మొసలి దేముళ్ళు, చింతలపూడి గ్రామ శాఖ అధ్యక్షుడిగా దాయిరి దేముడు, ఉపాధ్యక్షుడిగా మూలగుమ్మి నారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము శంకరరావు ఎన్నికయ్యారు. అలాగే కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, బూత్ కమిటీ సభ్యుల్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరికి టిడిపి మండల మాజీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, మాయా గ్రామాల మాజీ అధ్యక్షులు ముక్కు ఈశ్వరరావు, దాయిరి దేముడు అభినందనలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి - ఆరిలోవ : హెల్త్ సిటీలో ఉన్న శ్రీ సత్య హెల్త్ సెంటర్ ఆధ్వర్యాన గురువారం చినగదిలి శ్రీనగర్ షిరిడి సాయిబాబా ఆలయంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఆరిలోవ, చినగదిలి ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఆస్పత్రి ఎమ్‌డి, గైనికాలజిస్ట్ డాక్టర్ శోభ ఆధ్వర్యంలో డాక్టర్ రాకేష్ తదితరులు ఉచితంగా మధుమేహం, రక్తపోటు పరీక్షలతో పాటు సాధారణ వైద్య సేవలందించి, మందులు పంపిణీ చేశారు. శ్రీ సత్య హెల్త్ సెంటర్ సిబ్బంది సత్యవేణి, జగన్నాథ్, జానకి, ఇందు, ఫరిదా సేవలందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధిలో రూ.7.30 కోట్లు వ్యయంతో 18 అభివృద్ధి పనులకు గురువారం వార్డు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ వెంకటరావుతో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎవజఐ కాలనీలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి వార్డులోనూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సిసి.రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ ఎన్.అప్పారావు, పిళ్లా వెంకటరావు, మామిడి దుర్గారావు, 7వ వార్డు జనసేన అధ్యక్షులు నాగోతి నరసింహానాయుడు, నాగోతి సత్యనారాయణ, అచ్యుతరావు, నాగితి సూర్యప్రకాష్, పిళ్లా కృష్ణ, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

సొరియాసిస్‌పై వైద్య శిబిరం

ప్రజాశక్తి-మధురవాడ : సోరియాసిస్ వ్యాధి కారణాలు, లక్షణాలు, చికిత్సపై ప్రజలలో అవగాహన కల్పించడానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) చర్మవ్యాధుల చికిత్సా విభాగం (డెర్మటాలజి) ఆధ్వర్యాన గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ రాహుల్ రాయ్ మాట్లాడుతూ, దేశంలో 2 శాతం జనాభా సొరియాసిస్‌తో బాధపడుతున్నారని, ప్రాథమిక దశలో వైద్యులను సంప్రదించడం ద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా చూడవచ్చని తెలిపారు. గీతం ఆసుపత్రిలో అధునాతన చికిత్సా విధానాల ద్వారా వైద్యం అందిస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వారికి రక్త, స్కిన్ బయాప్సీ వంటి పరీక్షలు నిర్వహించారు. భీమిలి ప్రాథమిక వైద్య కేంద్రంలో కూడా ఈ ఉచిత అవగాహన, వైద్య పరీక్షా శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జిమ్సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్‌పి.రావు పాల్గొన్నారు.

4న జ్యోతిర్మయి బాబా శత జయంతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చెయ్యపేట మండలం కొమ్మళ్లపూడి శివారు అమరపురి విశ్వశాంతి జ్యోతిర్మయి బాబా శత జయంతి మహోత్సవాలు డిసెంబర్ 4న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమం కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఆశ్రమం అభివృద్ధికి ఎంపీ సీఎం రమేష్ రూ.20 లక్షలు ఎంపీ గ్రాంట్స్ నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ చైర్మన్ కృష్ణయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కోటి సంతకాల సేకరణ

పోస్టర్ల ఆవిష్కరణలో వైసిపి నేతలు

ప్రజాశక్తి - చీడికాడ : ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ యత్నాలను నిరసిస్తూ గురువారం మండలంలోని జె.బి.పురం. అడవి అగ్రహారం గ్రామాలలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు జి రాజబాబు, సర్పంచ్ సలాది గంగతల్లి శేషు మాట్లాడుతూ, వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని, మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డిప్యూటీ సీఎం ముత్యాలు నాయుడు పిలుపుతో చేపట్టిన సంతకాల సేకరణలో పార్టీ మండల అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ గొల్ల వెల్లి రాజబాబు, వైస్ ప్రెసిడెంట్ మిస్కా అర్జున, వైస్ ఎంపిపి ధర్మశెట్టి స్వాతి కొండబాబు, మాజీ సర్పంచ్ పాము వెంకటేశ్వర రాజు గంట మత్స్యరాజు, సనాది సన్యాసిరావు పాల్గొన్నారు

బోరు మరమ్మతుతో తీరిన నీటికష్టాలు

బోరు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

ప్రజాశక్తి- రావికమతం: మండలంలో కవగుంట యాదవ కాలనీలో శిధిలావస్థకు చేరిన మంచినీటి బోరును స్థానిక సర్పంచ్ సూర్యకుమారి చొరవతో కొత్తసామగ్రిని తీసుకొచ్చి మరమ్మతులు ఏసి పునరుద్ధరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి సూర్యకుమారి మాట్లాడుతూ యాదవ కాలనీలో 40 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన బోరునీటినే కాలనీవాసులు వాడుతున్నారన్నారు. అపుడపుడూ పాడైనా, వెంటనే మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తెస్తున్నామన్నారు. అయితే ప్రస్తుతం బోరులోని విడిభాగాలన్నీ పూర్తిగా పాడై పనికిరాకుండా పోయాయి. అయితే బోరునీటిని కాలనీవాసులు వినియోగిస్తున్న నేపథ్యంలో, పాడైన పాతసామగ్రినంతా తొలగించి, కొత్త పరికరాలను తీసుకొచ్చి బోరును పునరుద్ధరించినట్లు సర్పంచ్ కుమారి తెలిపారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండువారాలుగా బోరు పాడవ్వడంతో తాగునీటికి ఇక్కట్లు పడ్డామని, సర్పంచ్ చొరవతో సమస్య పరిష్కారమైందని స్థానికులు అంటున్నారు.

శరవేగంగా కెజిబివి నిర్మాణం

ప్రజాశక్తి నర్సీపట్నం,: మాకవరపాలెం మండలంలో రూ.2.12 కోట్లతో నిర్మిస్తున్న కెజిబివి కళాశాల భవన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. డిసెంబర్ నెలలో ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకున్నట్లు సంబంధిత శాఖ ఇంజనీర్ మూర్తి తెలిపారు, భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తికావచ్చాయని, ఫ్లోరింగ్ వైరింగ్ పనులు మాత్రమే చేయాల్సి ఉందన్నారు. కస్తూర్బా విద్యాలయలో వసతి సౌకర్యం లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త భవనాల నిర్మాణం పూర్తయి వినియోగంలోకి వస్తే వసతికష్టాలు తీరిపోతాయని కెజిబివి ఎస్ఓ త్రివేణి తెలిపారు.

నిర్మాణంలో ఉన్న కస్తూర్బా విద్యాలయ భవనం

బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాల్సిందే

- మత్స్యకారులు, నాయకులపై పెట్టిన కేసులను ఎత్తేయాలి

దీక్షాశిబిరంలో మాట్లాడుతున్న రైతు కూలీ సంఘం నేత

ప్రజాశక్తి -నక్కపల్లి : మత్స్యకారులు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి, బల్క్‌డ్రగ్‌పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాల్సిందేనని రైతు కూలీ సంఘం(ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కోన మోహనరావు, నవ యువ సమాఖ్య జిల్లా కన్వీనర్ నందారపు భాస్కరరావు డిమాండ్ చేశారు. మత్స్యకారులు, వారి పోరాటానికి సంఘీభావం తెలిపిన నాయకులపై పోలీసులు పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరారు. గురువారం మండలంలో రాజయ్యపేటలో బల్క్ డ్రగ్‌ను వ్యతిరేకిస్తూ మత్స్యకారులు తలపెట్టిన శాంతియుత రిలే దీక్షలు 54వ రోజున దీక్షా శిబిరాన్ని సందర్శించి, మత్స్యకారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజయ్యపేట ప్రాంతంలో 1276 ఎకరాల్లో బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని,గతంలో సేకరించిన 454 ఎకరాలతో పాటు, ఉపమాక, సిహెచ్ఎల్ పురం, పెదతీనార్ల, గుర్రాజుపేట మొదలైన గ్రామాల్లో మరొక 816 ఎకరాలు భూసేకరణకు ప్రకటించిందన్నారు. ఇప్పటికే హెటిరో పరిశ్రమలతో జీవనోపాధిని కోల్పోయిన మత్స్యకారులు, కాలుష్యకారకమైన బల్క్‌డ్రగ్ పార్కు వద్దని ఆందోళన చేస్తున్నారన్నారు. ఆగస్టు నెలలో నక్కపల్లిలో పోలీస్ బందోబస్తు, నిర్బంధం మధ్య జరిపిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకించారని, అయినప్పటికీ పర్యావరణ శాఖ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులు లేకుండానే, బల్క్‌డ్రగ్ పార్కుకు ఏర్పాటుకు సమాయత్తం కావడం దుర్మార్గమన్నారు. ఉపాధి లేకున్నా, పనులు మానుకుని రోజుల తరబడి తమ మనుగడకు మత్స్యకారులు ఆందోళన చేస్తుంటే, వందలాదిమందిపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం నిర్బంధానికి పాల్పడడం సరికాదన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మత్స్యకారుల ఆవేదన, ఆందోళనను గౌరవించి, బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పాతమల్లంపేట పంచాయతీ అచ్చియ్యపేట గ్రామంలో రూ.4.30లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, వార్డు సభ్యురాలు అడ్డూరి బంగారమ్మ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు.. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గెడ్డం నానాజీ, యువ నాయకులు గెడ్డం ఆనంద్, కెల్లా రాజుబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ వాసు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశాజనకంగా వరి

- సాధారణం కన్నా ఎక్కువ విస్తీర్ణంలో సాగు
- మంచి దిగుబడులపై అన్నదాతల ఆశలు

రైతులకు సూచనలు చేస్తున్న ఎఒ ఉమాప్రసాద్

ప్రజాశక్తి -నక్కపల్లి ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో నక్కపల్లి మండలంలోప్రధాన వరిపంట ఆశాజనకంగా ఉంది. మునిపెన్నడూ లేని విధంగా సాదారణం కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వరి నాట్లు వేసారు. ఖరీఫ్ ఆరంభంలో వర్షాలు ముఖం చాటేసినా తర్వాత అనుకూలించడం అన్నదాతల్లో ఆశలు చిగురించాయి. గతేడాది 4535 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు వేస్తే, ఈ ఏడాది 5800 పైచిలుకు ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేసారు.

ఆగస్టు నెలలో వరి నాట్లు ప్రారంభించినప్పటికీ తొలుత సరైన వర్షాలు లేకపోవడంతో మందకొడిగా సాగిన నాట్లు సెప్టెంబర్ నెలాఖరు వరకు కొనసాగాయి. ఆగస్టు రెండవ వారంలో కురిసిన వర్షంతో వరి నాట్లు ఊపందుకున్నాయి. ఆగస్టు 18 నాటికి 1250 ఎకరాల్లోనే నాట్లు పడగా,, ఆగస్టు నెల ఆఖరికి 3200 ఎకరాల్లోనూ, సెప్టెంబర్ 15 నాటికి 4050 ఎకరాల్లోనూ, నెలాఖరుకు 5800 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి ఈ ఏడాది ఖరీఫ్ తొలినాళ్లలో బోర్లు, నీటిమోటార్లుతో తడులుపెట్టి, నారుమళ్లను కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడి,న రైతన్నలు, తర్వాత సానుకూల వర్షాలతో సాగు ఊపందుకుంది. పెట్టుబడులు అధికమైనప్పటికీ పైర్లు ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందంగానే ఉన్నారు. అక్కడక్కడా పైర్లకు తెగుళ్ళు, చీడపీడలు ఆశించడంతో వ్యవసాయాధికారి ఉమాప్రసాద్, ఇతర సిబ్బంది సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు. మరికొన్ని రోజులు ప్రకృతి కరుణిస్తే ఈ ఏడాది మంచి దిగుబడులు చేతికి వస్తాయని అన్నదాతలు ఆశిస్తున్నారు.

సస్యరక్షణపై రైతులకు సూచనలు

ప్రజాశక్తి -చీడికాడ : వరి పంటకు ఆశించే తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం జిల్లా కు చెందిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు సూచించారు. గురువారం క్షేత్రపర్యటనలో భాగంగా ఖండివరం గ్రామాన్ని సందర్శించారు. పంటపొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. వరిపైర్లలో పొటాష్ లోపం కనిపిస్తోందని, తగిన మోతాదు అందించాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

జిల్లా స్థాయి హరిభజన పోటీలు

బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-రోలుగుంట : మండలంలో కుసర్లపూడి గ్రామంలో మాజీ సర్పంచ్ గండి తాతాజీ ఆధ్వర్యంలో పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో జిల్లాస్థాయి హరిభజన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 40 గ్రామాలకు చెందిన హరిభజన బృందాలు పాల్గొనగా, వారిని గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహించారు. . గత నెల 22న ప్రారంభమై, కార్తీకపౌర్ణమి వరకు సాగిన పోటీల్లో. సెమీఫైనల్‌కు 12 బృందాలు చేరుకోగా, వారిలో. గాజువాక ప్రాంతానికి చెందిన బాలమురళీకృష్ణ బృందం మొదటి బహుమతిని, బొడ్డేపల్లి కనకమహాలక్ష్మి గ్రూపునకు రెండవ బహుమతిని, బదలారం బాల బంగారుతల్లి బృందానికి మూడో బహుమతిని, పెనుగొల్లు, ధర్మవరం నూకాంబిక గ్రూపునకు, వజ్రగడ శ్రీవేణుగోపాలస్వామి తర్వాత బహుమతులు అందజేఆరు. మిగిలిన ఆరు గ్రూపులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి గండి సింహాద్రి పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

నిర్మాణం పూర్తయి ఆరేళ్లయినా
ప్రారంభించేదెన్నడో..?

నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సచివాలయ భవనం

ప్రజాశక్తి నర్సీపట్నం,: మాకవరపాలెం మండల కేంద్రంలోని సచివాలయం నిర్మాణం పూర్తయి ఆరేళ్లు గడిచినా నేటికీ ప్రారంభానికి నోచుకోక అందుబాటులోకి రాలేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. దీంతో పరాయి పంచన, పంచాయతీ కార్యాయంలో బిక్కుబిక్కుమంటూ సచివాలయ సిబ్బంది విధలుఉ నిర్వహించాల్సి వస్తోందని వాపోతున్నారు. మండల కేంద్రం కావడంతో నిత్యం వివిధ పనులపై ఇతర గ్రామాల ప్రజలు వస్తున్నారని, కనీస వసతులు లేని పాత పంచాయతీ భవనంలో సచివాలయ సిబ్బంది పడుతున్న అవస్థలను చూసి అవాక్కవుతున్నారని వాపోయారు. తక్షణమే కొత్తగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోటవురట్ల: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ అన్నారు . గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల, గ్రామస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో చెత్తను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంతోపాటు దోమల నివారణ మందులుపిచికారి చేయాలని సూచించారు, పరిశుభ్రమైన తాగునీటి అందించడం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి హెల్త్ క్యాంప్ నిర్వహించాలని సూచించారు, కార్యక్రమంలో మండల గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ చంద్రశేఖర్

తప్పుడు కేసులపై ఫిర్యాదు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్

ప్రజాశక్తి నర్సీపట్నం: రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న అయ్యన్నపాత్రుడు తమ పార్టీ నాయకులు. కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపిచారు. తప్పుడు కేసులపై జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసి న్యాయం కోరతామనానరు. ఇటీవల మాకవరపాలెం మండలం బయ్యావరం వైసిపి నేత సుకల శ్రీనివాసరావుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పాలు చేస్తున్నారన్నారు. అక్రమంగా ఓట్లను తొలగిస్తున్నారని విఆర్ఒను అడిగినందుకు అక్కడే ఉన్న టిడిపి నేతలు తమ పార్టీ నేత లాలం సీతారామ తేజను దౌర్జన్యంగా కొట్టడమే కాకుండా, విఆర్ఒపై ఒత్తిడి తెచ్చి తిరిగి కేసు నమోదు చేయించారన్నారు. ఈనెల ఒకటిన ఘటన జరిగితే 2న ఫిర్యాదు చేశారని, నాటి నుంచి ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్‌లోనే ఉంచి తిప్పిస్తున్నారని, అయితే ఇదే క్రమంలో ఇతనిపై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదు చేశారన్నారు. ఒకదాని వెంట మరొకటి కేసులు పెట్టిస్తూ రిమాండ్‌కు పంపి రౌడీ షీటు ఓపెన్ చేయాలని చూస్తున్నారన్నారు. జరిగిన ఘటనపై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని ఎఎస్పికి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. అయ్యన్నపాత్రుని మెప్పు పొందేందుకే నర్సీపట్నం పోలీసులు ఇటువంటి తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. మాకవరపాలెం మాజీ ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బొడ్డు గోవిందరావు, ఎం చంటి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నాటక పోటీలకు మంచాల మోడల్ విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్

ప్రజాశక్తి- చీడికాడ : దక్షిణ భారత సైన్స్ నాటక పోటీల్లో భాగంగాఈ నెల 6న రాష్ట్ర స్థాయిలో ప్రదర్శన ఇవ్వడానికి అనకాపల్లి జిల్లా నుంచి ప్రథమ స్థానంలో చీడికాడ మండలం మంచాల ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట లక్ష్మీ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను బెంగళూరులో జరగబోయే దక్షిణ భారతదేశ సైన్స్ నాటక పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. అంతేకాకుండా మండల స్థాయి చెకుముకి పోటీల్లో ప్రతిభ కనబరిచి, ఆదర్శ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా,ఎంపికైన విద్యార్థులకు అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు నాయుడు, డిఎస్ఓ కాళిదాసు పాఠశాల కమిటీ చైర్మన్ నారాయణమూర్తి, వైస్‌చైర్మన్ మంగ, సభ్యులు సిబ్బంది అభినందించారు.

పిఎసిఎస్ డైరెక్టర్‌పై దాడి

- పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి -నర్సీపట్నం: మాకవరపాలెం పిఎసిఎస్ డైరెక్టర్ అడిగర్ల రాంబాబుపై గురువారం కొందరు దాడి చేశారు. దీనిపై బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు, ఇటీవల రాచపల్లి సర్వేనెంబర్ 737లో రీ సర్వే నిర్వహించాలని చేసిన ఫిర్యాదుతో సర్వే అధికారులు వస్తారని సమాచారం ఇవ్వడంతో పిఎసిఎస్ డైరెక్టర్ అడిగర్ల రాంబాబు అక్కడ వేచి ఉండగా, 12 మంది వ్యక్తులు తనపై దాడి చేసి గాయపరిచారని, తన సెల్ ఫోను, రూ.పదివేల నగదును పట్టుకుపోయారని బాధితుడు ఫిర్యాదు చేశాడు.

విశాఖ బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

విశాఖ బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ బాలోత్సవాన్ని డిసెంబర్ 9 నుంచి 11 వరకు నగరంలోని సెయింట్ ఆంథోనీ ఓల్డ్ తెలుగు ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జిఎస్.రాజేశ్వరరావు తెలిపారు. విశాఖ బాలోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, విశాఖ వ్యాలీ రోటరీ ట్రస్ట్ చైర్మన్ ఎంవి.జానకిరామ్, బాలోత్సవం అధ్యక్షులు పి.రఘు, ప్రధాన కార్యదర్శి జిఎస్.రాజేశ్వరరావు, కోశాధికారి సిహెచ్.సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వై.మోదాంబిక ాదేవి, ఎల్లాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ వరుసగా మూడో సంవత్సరం బాలోత్సవాన్ని కూడా సెయింట్ ఆంథోనీ స్కూల్‌లోనే నిర్వహిస్తున్నామని, అందుకు సహకరిస్తున్న స్కూల్ యాజమాన్యానికి, ముఖ్యంగా ఫాదర్ రత్నకుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సారి బాలోత్సవాన్ని విశాఖ వ్యాలీ రోటరీతో కలిసి నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే నగరంలోని 52 మంది ప్రముఖులతో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, డిఇఒ ఎన్.ప్రేమ్‌కుమార్ ఆహ్వాన సంఘంలో గౌరవ అతిథులుగా ఉండడానికి అంగీకరించారని తెలిపారు. బాలోత్సవం గౌరవాధ్యక్షులు జానకిరామ్ మాట్లాడుతూ బాలోత్సవ విజయవంతానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అధ్యక్షులు రఘు మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనే వారందరికీ సర్టిఫికెట్లు, విజేతలకు జ్ఞాపికలు ఇస్తామన్నారు. కిందటిసారి 8 వేల మంది పిల్లలు పాల్గొన్నారని, ఈసారి అంతకన్నా ఎక్కువమంది పాల్గొనే అవకాశముందని తెలిపారు. ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ 76 ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బాలోత్సవం ఉపాధ్యక్షులు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రకాష్‌లో ఉత్సాహంగా రిమ్ జిమ్

రిమ్‌జిమ్‌లో చిన్నారుల ప్రదర్శనలు

ప్రజాశక్తి - పాయకరావుపేట : పట్టణంలోని శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో గురువారం రిమ్ జిమ్ -2025 ఘనంగా ప్రారంభమైనది. రిమ్-జిమ్‌లో తుని, పాయకరావుపేట, అన్నవరం శాఖల ప్రకాష్ విద్యాసంస్థల విద్యార్థులు 5500 మంది పాల్గొన్నారు. సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాలపై సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 31 రకాల పోటీలు నిర్వహిస్తున్నామని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్ విజయ్ ప్రకాష్ తెలిపారు. రిమ్ జిమ్ కార్యక్రమం ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించి, అదేరోజున ముగింపు వేడుక నిర్వహిస్తామన్నారు కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్ మూర్తి, కన్వీనర్ నీలాదేవి, అకడమిక్ ఇన్‌ఛార్జి లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

సాయం అందజేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి నర్సీపట్నం : ముఖ్యమంత్రి సహాయనిధి సాయంతో పేద కుటుంబాలకు స్వావలంబన లభిస్తుందనిరాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు, గురువారం తన క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం, నర్సీపట్నం రూరల్, మాకవరపాలెం నాతవరం మండలాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ.5,47,527 విలువైన సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంలో కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు, ఇంతవరకు నియోజకవర్గంలో 102 మంది లబ్ధిదారులకు రూ.కోటి సాయం అందించామన్నారు. కార్యక్రమంలో కరక సత్యనారాయణ, మాకవరపాలెం మండల అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

అభినందిస్తున్న డిఎస్‌పి శ్రావణి

ప్రజాశక్తి - చీడికాడ : పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని డిఎస్పి శ్రావణి ఆదేశించారు గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా చీడికాడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు పోలీస్ స్టేషన్ లో కేసుల వివరాలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్‌స్టేషన్ పని తీరు బాగుందని ఎస్ఐ సతీష్, సిబ్బందిని అభినందించారు, పెండింగ్‌లోనున్న కేసుల పరిష్కారానికి సూచనలు చేశ్శారు. గంజాయి రవాణా, అమ్మకాలపై నిఘా పెంచాలని, గంజాయి నిందితుల కదలికపై సమాచారం తెలుసు కొని కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి నేరస్తులను గుర్తించి వారిపై పిడిటి, ఎన్‌డిపిఎస్ కేసులను నమోదు చేయాలనీ సూచించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బాలికలపై జరుగుతున్న వేధింపులు, అకృత్యాలపై గ్రామాల్లోని బాలికలకు అవగాహన కల్పించాలని మహిళా పోలీసులకు సూచించారు. శక్తి యాప్ డౌన్‌లోడ్, వారియర్స్ గ్రూపుల ఏర్పాటుపై దిశానిర్ధేశం చేశారు.కార్యక్రమంలో కె. కోటపాడు సిఐ పి.పైడపునాయుడు పాల్గొన్నారు

నీటి పథకం నిర్మించారు... ప్రారంభం మరిచారు..

తాగునీటి కష్టాలపై మహిళల నిరసన

కలుషిత నీటితో గొల్లపేట వాసుల కష్టాలు : వాటర్‌ట్యాంకు ఎక్కి ఖాళీ బిందెలతో ఆందోళన

వాటర్‌ట్యాంకు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి-రోలుగుంట : సలక్షణంగా రక్షితనీటి పథకాన్ని నిర్మించినా, వినియోగంలోకి తేవడంలో నిర్లక్ష్యం, అలసత్వం వల్ల తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని కొత్తూరు పంచాయతీ గొల్లపేట గ్రామ మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం సిపిఎం ఆధ్వర్యంలో మహిళలంతా ఖాళీ బిందెలతో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు మాట్లాడుతూ గ్రామంలో 40 కుటుంబాల ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.22.లక్షలతో 10వేల లీటర్ల సామర్థ్యంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేశారన్నారు. రెండు రోజులు ట్రయల్ రన్‌గా కుళాయిల ద్వారా నీటి సరఫరా చేశారని, తర్వాత పత్తా లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి పథకం ద్వారా తాగునీరు సరఫరా కావడంతో తమ దాహార్తి కష్టాలు తీరిపోయాయని ప్రజలెంతో ఆనందం వ్యక్తం చేయగా, అధికారుల నిర్వాకంతో తాగునీరు అందని పరిస్థితి ఉందన్నారు. దీనిపై నెల రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేయడంతో ఇంజనీరింగ్ అధికారులు గ్రామాన్ని సందర్శించారని, అయితే నీటి సమస్యను పరిష్కరించలేదని మండిపడ్డారు. దీనిపై నర్సీపట్నం ఆర్‌డిఒ కార్యాలయంలో పిజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. నీటి పథకం నిర్మాణం పూర్తయి వినియోగంలోకి రాకపోవడంతో, గ్రామంలోని బోర్ల నుంచి వస్తున్న దుర్వాసనభరితమైన కలుసిత నీటిని వినియోగిస్తూ వ్యాధులు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధిపీడితులకూ ప్రభుత్వం వైద్యం అందక, వేలల్లో ఖర్చుపెట్టి, ప్రయివేటు డాక్టర్లను ఆశ్రయించక తప్పడ ంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, నిర్మాణం పూర్తయిన రక్షితనీటి పథకాన్ని ప్రారంభించి, వినియోగంలోకి తేవాలని, ప్రజల నీటికష్టాలకు విముక్తి కల్పించాలని గోవిందరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.